విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 301 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 24 మార్చి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




## కొలంబియాలో కూలిన విమానం.. 90 మంది సైనికుల మృతి!

### మంటల్లో కాలిపోతున్న విమానం

బొగొటా: కొలంబియా సైనిక విమానం ఘోర ప్రమాదానికి గురైంది. స్థానిక కాలమానం ప్రకారం.. సోమవారం ఉదయం అది పెరూ సరిహద్దుల్లోని ప్యూర్టో లెగిజామో విమానాశ్రయంలో టేకాఫ్ సమయంలో కూలిపోయింది. వెంటనే మంటలంటుకున్నాయి. ప్రమాదం సమయంలో అందులో 110 మంది సైనికులున్నారు. ఇప్పటిదాకా 90 మంది మరణించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. మృతులకు కొలంబియా రక్షణ మంత్రి పెడ్రో అర్నుల్ఫో శాంచెజ్ సంతాపం తెలిపారు.

- మిగతా2లో



## పెను ప్రమాదంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

### అంతర్జాతీయ ఇంధన సంస్థ హెచ్చరిక

వెల్లింగ్టన్: ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతి పెద్ద ముప్పును ఎదుర్కొంటోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ(ఐఈఏ) సోమవారం వెల్లడించింది. "ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే దానివల్ల తలెత్తే సంక్షోభం ప్రతి దేశంపై ప్రభావం చూపుతుంది" అని సంస్థ అధిపతి ఫాతీహ్ బిరోల్ హెచ్చరించారు. 1970 దశకంలో రెండుసార్లు తలెత్తిన చమురు సంక్షోభాలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఉత్పన్నమైన సహజవాయు సంక్షోభం మొత్తం కలగలిస్తే ఎంత నష్టం వస్తుందో అంతకన్నా ఎక్కువ నష్టం పశ్చిమాసియా ప్రస్తుత యుద్ధం వల్ల తలెత్తుతోందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో తొమ్మిది దేశాల్లోని

- మిగతా2లో



# ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌తో ఉత్తరాంధ్రలో కొత్త శకం

- ఏపీ పారిశ్రామికవృద్ధిలో ఇది మేలిమలుపు
- 2028 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగాలు
- శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ఇండియా ఉక్కు కర్మాగారం నిర్మాణంతో ఉత్తరాంధ్రలో కొత్త చరిత్ర సృష్టించబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో సోమవారం ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. విశాఖ ఉక్కు మన ఆత్మగౌరవమైతే.. ఆర్సెలార్ మిత్తల్ నిప్పన్ స్టీల్ పరిశ్రమ మన సత్తాను ప్రపంచానికి చాటి చెబుతుందన్నారు. ఈ రెండు ఉక్కు పరిశ్రమలు దేశ ఉక్కు రంగంలో రాష్ట్రాన్ని ఉన్నతస్థాయిలో నిలుపుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఉక్కు నగరానికి ఈరోజు పునాదిరాయి వేశామని, దీంతో ఈ ప్రాంత రూపురేఖలు మారతాయని చెప్పారు. రవాణా, హోటల్ పరిశ్రమ, రియల్ ఎస్టేట్, విద్య, వైద్య తదితర రంగాల్లో అనేక మార్పులు వస్తాయన్నారు. ఎలాంటి ఇబ్బందీ పెట్టకుండా ఈ ప్రాజెక్టుకు భూములిచ్చేందుకు ముందుకొచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమ నిర్మాణానికి స్థానిక ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలివీ..

### రెండు దశల్లో నిర్మాణం

5,465 ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగాలొస్తాయి. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తాం. మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ టన్నులు (ఎంటీపీఏ), రెండో దశలో 10.5 ఎంటీపీఏ ఉత్పత్తి జరుగుతుంది. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్‌ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్‌ఫర్నేస్ అందుబాటులోకి వస్తాయి. స్టీల్‌ప్లాంట్‌తో పాటు 50 ఎంటీపీఏ సామర్థ్యంతో

- మిగతా2లో

### ఏపీ అభివృద్ధిలో ఇదో మైలురాయి

ఆర్సెలార్ మిత్తల్ నిప్పన్ స్టీల్ పరిశ్రమకు శంకుస్థాపన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక ప్రధాన మైలురాయి. దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ఒక ప్రపంచస్థాయి సమీకృత ఉక్కు కర్మాగారానికి నాంది పలుకుతున్నందుకు ఏపీకి అభినందనలు. ఇది అక్కడి యువతకు అవకాశాలను సృష్టించి, పారిశ్రామిక ఆవిష్కరణల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడుతుంది.

ప్రధాని మోదీ సందేశం

## గ్యాస్ సంక్షోభానికి చెక్... ఎల్పీజీకి బదులు పీఎన్జీ!

### సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పీఎన్జీ వినియోగాన్ని పెంచాలని ఆదేశం
- ప్రతి ఇంటికీ పైప్డ్ గ్యాస్ కనెక్షన్ ఇచ్చేలా కార్యాచరణకు సూచన
- అకాల వర్షాల పంట నష్టంపై మార్చి 26 లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశం
- ప్రజా సేవల్లో ఏఐ వినియోగానికి తిరుమల విజయమే నిదర్శనమన్న సీఎం



రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగంపై దృష్టి సారించడమే సరైన మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్ అందించేలా సమగ్ర

- మిగతా2లో



## ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..

### ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో పవన్


- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటుపై హర్షం
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడి
- ఆధునిక టెక్నాలజీతో పర్యావరణానికి హాని కలగకుండా చూడటం అభినందనీయం అన్న పవన్

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో

- మిగతా2లో

## పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి


- లోక్ సభలో ప్రధాని మోదీ ప్రసంగం
- పశ్చిమాసియా సంక్షోభం భారత్‌కు ఆర్థికంగా, భద్రతాపరంగా పెను సవాల్ అని ప్రధాని మోదీ
- కోటి మంది ప్రవాస భారతీయుల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్న ప్రధాని
- ఇప్పటికే 3.75 లక్షల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని వెల్లడి
- దేశంలో ఎరువుల కొరత లేదు, ఆర్థిక వ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయని స్పష్టీకరణ



పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా భారత్ ఊహించని సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం లోక్‌సభలో వెల్లడించారు. ఈ యుద్ధం గల్ఫ్ దేశాల్లోని

- మిగతా2లో

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది



- అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ పరిశ్రమకు భూమిపూజ
- హాజరైన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి నారా లోకేశ్
- ఆసక్తికర ప్రసంగించిన నారా లోకేశ్

2019 నుంచి తన ప్రయత్నాలను వివరించిన మంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ

- మిగతా2లో

## ఇరాన్‌లోని 'గౌరవనీయ వ్యక్తి'తో చర్చలు జరుపుతున్నాం

- ఇరాన్ తో ఒప్పందం కుదిరే అవకాశం ఉందన్న ట్రంప్
- తన అల్లుడు చర్చలు జరుపుతున్నాడని వెల్లడి
- ఈ ఒప్పందం కోసం ఇరు దేశాల మధ్య 15 అంశాలపై చర్చలు జరుగుతున్నాయని వివరణ
- ఒప్పందం కుదరకపోతే దాడులు మళ్లీ మొదలవుతాయని ప్రకటన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో తాము రహస్యంగా చర్చలు జరుపుతున్నామని, ఆ దేశంలోని ఒక 'గౌరవనీయ వ్యక్తి'తో నేరుగా మాట్లాడుతున్నామని వెల్లడించారు. అయితే, ఆ వ్యక్తి కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కాదని చెప్పారు. అసలు ఆయన బతికున్నాడో లేదో కూడా తమకు తెలియదంటూ వ్యాఖ్యానించారు. ఫ్లోరిడాలోని పామ్

- మిగతా2లో



# గ్యాస్ సంక్షోభానికి చెక్... ఎల్పీజీకి బదులు పీఎన్జీ!

-మొదటిపేజీ తరువాయి

కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం, టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, గ్యాస్ సంక్షోభాన్ని విద్యుత్ రంగానికి ఒక అవకాశంగా మలుచుకోవాలని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్ల వంటి వాటి వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణకు 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ కేవలం 60 వేల మంది మాత్రమే వినియోగించుకుంటున్నారని అధికారులు వివరించగా.. దీనిని 100 శాతం వినియోగంలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం 10 వేల కొత్త పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా లక్ష్యం నిర్దేశించారు.

నిలిచిపోయిన శ్రీకాకుళం – కాకినాడ పైప్‌లైన్ పునరుద్ధరణ కోసం కేంద్ర మంత్రికి తక్షణమే లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు అవసరమైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలన్నారు. వాణిజ్య రంగంలో సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు 'నేచురల్ గ్యాస్ పాలసీ'ని వచ్చే కేబినెట్ సమావేశం ముందుకు తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేయాలన్నారు. గత ఐదు రోజులుగా గృహావసరాలకు రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు.

**పంట నష్టంపై మార్చి 26లోగా నివేదిక**

అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో జరిగిన పంట నష్టంపై ప్రాథమిక వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 26వ తేదీలోగా పంట నష్టంపై పూర్తిస్థాయి అంచనాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో జీఎస్‌డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరిగిన నేపథ్యంలో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**పాలనలో టెక్నాలజీ వినియోగంపై ప్రశంస**

టెక్నాలజీ వినియోగంతో అన్ని రంగాల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని, దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యే నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో తిరుమలలో క్యూలైన్ల నిర్వహణ మెరుగుపడిందని, భక్తుల నిరీక్షణ సమయం తగ్గి దాదాపు 20 శాతం అదనపు దర్శనాలు సాధ్యమయ్యాయని వివరించారు.

అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటుతో ప్రసాదం నాణ్యత పెరిగిందని, భక్తులు, శ్రీవారి సేవకుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన శాఖలు కూడా మెరుగైన ప్రజా సేవల కోసం ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి సారించాలని ఆదేశించారు.

ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీటీవీల ద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంతో సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెంచేలా చూడాలని, ఇందుకు పొరుగు రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయాలని

సూచించారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచాలని, ప్రభుత్వ శాఖలు డేటాను సమర్థంగా వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..
# ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో పవన్

-మొదటిపేజీ తరువాయి

జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్‌ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది

-మొదటిపేజీ తరువాయి

భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్‌ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన 30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను.

గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. ఈరోజు ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు ఊహించని సవాళ్లు ఎదురయ్యాయి

-మొదటిపేజీ తరువాయి

భారతీయులపై, దేశ వాణిజ్యంపై, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ సంక్షోభంపై విదేశాంగ మంత్రి జైశంకర్, కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇప్పటికే సభకు వివరించారని గుర్తుచేశారు. ఈ సంక్షోభానికి త్వరగా పరిష్కారం కనుగొనాలని ప్రపంచ దేశాలన్నీ కోరుకుంటున్నాయని తెలిపారు.

**ఇంధన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు**

భారత్‌కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. యుద్ధం కారణంగా ఈ మార్గంలో నౌకల రాకపోకలు సవాలుగా మారాయని అన్నారు. "అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది" అని ఆయన వివరించారు. దేశం తన ఎల్పీజీ అవసరాల్లో 60 శాతం దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని దేశీయ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని కూడా పెంచుతున్నట్లు చెప్పారు.

**వ్యూహాత్మక చర్యలతో పెరిగిన ఇంధన భద్రత**

గత 11 ఏళ్లలో ఇంధన భద్రత కోసం తమ ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక చర్యలను ప్రధాని మోదీ వివరించారు. గతంలో కేవలం 27 దేశాల నుంచి ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ వంటివి దిగుమతి చేసుకోగా, నేడు 41 దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయికి చేరామని తెలిపారు. సంక్షోభ సమయాల కోసం ముడి చమురు నిల్వలకు ప్రాధాన్యత ఇచ్చామని, ప్రస్తుతం దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని 64 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెంచేందుకు పనులు జరుగుతున్నాయని చెప్పారు.

ఇవి కాకుండా ఆయిల్ కంపెనీల వద్ద ఉండే నిల్వలు అదనమని అన్నారు. చమురు, గ్యాస్ సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా వివిధ దేశాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, గల్ఫ్, ఇతర సముద్ర మార్గాలను నిశితంగా గమనిస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

**పరిస్థితులు ఆందోళనకంగా ఉన్నాయి**

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభం భారత్‌కు ఆర్థిక, జాతీయ భద్రత,

మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందని వివరించారు. "యుద్ధంలో చిక్కుకున్న దేశాలతో, దాని ప్రభావానికి గురైన దేశాలతో భారత్‌కు విస్తృతమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మనకు అవసరమైన ముడి చమురు, గ్యాస్‌లో సింహభాగం ఈ ప్రాంతం నుంచే దిగుమతి అవుతోంది. ఇతర దేశాలతో మన వాణిజ్యానికి ఈ ప్రాంతం ఒక ముఖ్యమైన మార్గం కూడా. అందువల్ల, ఈ యుద్ధం మనపై తీవ్ర ప్రభావం చూపుతోంది" అని మోదీ పేర్కొన్నారు.

పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు నివసిస్తూ, పనిచేస్తున్నారని, అలాగే వాణిజ్య నౌకల్లో పనిచేసే భారత సిబ్బంది సంఖ్య కూడా చాలా ఎక్కువని, ఈ కారణాల వల్ల భారత్ ఆందోళన సహజంగానే ఎక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ప్రవాస భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం**

సంక్షోభ ప్రాంతాల్లోని భారతీయుల భద్రత, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రభావిత దేశాల్లోని ప్రతి భారతీయుడికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నాం. నేను స్వయంగా రెండు దఫాలుగా చాలా పశ్చిమాసియా దేశాల అధినేతలతో ఫోన్‌లో మాట్లాడాను. భారతీయులకు పూర్తి భద్రత కల్పిస్తామని వారంతా హామీ ఇచ్చారు" అని తెలిపారు. దురదృష్టవశాత్తు కొందరు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు గాయపడ్డారని చెబుతూ, వారి కుటుంబాలకు అవసరమైన మద్దతు అందిస్తున్నామని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూస్తున్నామని వివరించారు.

ఇప్పటికే 3,75,000 మందికి పైగా భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని, ఒక్క ఇరాన్ నుంచే 700 మంది మెడికల్ విద్యార్థులతో సహా వెయ్యి మంది వచ్చారని తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయ పాఠశాలల్లో 10, 12వ తరగతి పరీక్షలను సీబీఎస్ఈ రద్దు చేసిందని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

**రైతులపై ప్రభావం పడకుండా చర్యలు**

పశ్చిమాసియా సంక్షోభం రైతులపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. "రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు దేశంలో పుష్కలంగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు వేయడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. గత కొన్నేళ్లుగా మేం తీసుకున్న చర్యల వల్ల వివిధ మార్గాల్లో ఎరువుల దిగుమతి సాధ్యమైంది. రైతులకు 'మేక్ ఇన్ ఇండియా' ఎరువుల ప్రత్యామ్నాయాన్ని కూడా ఇచ్చాం" అని ఆయన వివరించారు. డీజిల్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు రైతులకు 22 లక్షలకు పైగా సోలార్ పంపులను అందజేసినట్లు గుర్తుచేశారు.

# ఇరాన్‌లోని 'గౌరవనీయ వ్యక్తి'తో చర్చలు జరుపుతున్నాం

-మొదటిపేజీ తరువాయి

బీచ్‌లో తన అధికారిక విమానం 'ఎయిర్ ఫోర్స్ వన్' ఎక్కే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌తో యుద్ధానికి ముగింపు పలికే ఒక ఒప్పందం కుదిరేందుకు బలమైన అవకాశం ఉందని ట్రంప్ తెలిపారు. ఈ ఒప్పందం కోసం ఇరు దేశాల మధ్య 15 అంశాలపై చర్చలు జరుగుతున్నాయని, ఇందులో ఇరాన్ అణు ఆయుధాలను పూర్తిగా వదులుకోవడం తమ మొదటి మూడు ప్రాధాన్యతలలో ఒకటిగా ఉందని ఆయన వివరించారు. "ఒప్పందానికి చాలా బలమైన అవకాశం ఉంది, కానీ దేనికీ గ్యారెంటీ లేదు. ఇరు పక్షాల మధ్య చాలా అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది" అని అన్నారు. ఈ చర్చల్లో తన సలహాదారు స్టీవ్ విట్కాఫ్, అల్లుడు జారెడ్ కుష్నర్ కూడా పాలుపంచుకుంటున్నారని తెలిపారు. ఈ చర్చల కోసం ఇరానే తమను సంప్రదించిందని, తాము కాదని ట్రంప్ స్పష్టం చేశారు. "సుమారు 10 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాన్ని పేల్చివేయడానికి మేము సిద్ధమయ్యాం. కానీ చివరి నిమిషంలో వారే ఫోన్ చేసి డీల్ కోరారు. మేం కూడా ఒప్పందానికి సిద్ధంగా ఉన్నాం. కానీ అది మంచి ఒప్పందమై ఉండాలి. ఇకపై యుద్ధాలు, అణు ఆయుధాలు ఉండకూడదు. ఒప్పందం కుదిరితే ఇరాన్ వద్ద ఉన్న యురేనియం మేం తీసుకుంటాం" అని ట్రంప్ అన్నారు.

చర్చల పురోగతిని చూసేందుకు ఇరాన్‌పై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. "ఈ ఐదు రోజుల్లో చర్చలు సఫలమైతే అంతా సర్దుకుంటుంది. లేదంటే, మా పని మేం చేసుకుంటూ బాంబులు వేస్తూనే ఉంటాం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ ఒప్పందం గనుక కార్యరూపం దాల్చితే, అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు బాగా పడిపోతాయని అన్నారు. మధ్యప్రాచ్యంలోని తమ భాగస్వామ్య దేశాల ప్రయోజనాలను కూడా ఈ చర్చల్లో దృష్టిలో ఉంచుకున్నామని ట్రంప్ పేర్కొన్నారు.

# కొలంబియాలో కూలిన విమానం.. 90 మంది సైనికుల మృతి!

-మొదటిపేజీ తరువాయి

అయితే అధికారులు ధ్రువీకరించే వరకూ ఓపికగా ఉండాలని సూచించారు. హెర్క్యులస్ సీ-130 అనే ఈ విమానాన్ని కొలంబియా వైమానిక దళం నిర్వహిస్తోంది. సైనికులను తరలించడానికి దీనిని వినియోగిస్తారు. ఇది అమెరికా తయారీ విమానం. ప్యూర్టో లెగిజామో విమానాశ్రయంలో టేకాఫ్ అవుతుండగా కూలిపోయింది. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమయ్యాయి.

# పెను ప్రమాదంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

40 ఇంధన సదుపాయాలు తీవ్రంగా లేదా అతి తీవ్రంగా దెబ్బతిన్నాయని ఫాతీహ్ బిరోల్ తెలిపారు. దాచివుంచిన చమురును మరింత పెద్ద పరిమాణంలో విడుదల చేయాల్సిందిగా కోరుతూ తాను ఐరోపా, ఆసియా దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఆయన తెలిపారు.

# ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌తో ఉత్తరాంధ్రలో కొత్త శకం

-మొదటిపేజీ తరువాయి

క్యాప్టివ్ పోర్టు రానుంది. రూ.11,192 కోట్లతో 316 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేస్తారు. దీనిద్వారా 6 వేల మందికి ఉద్యోగాలొస్తాయి. ఇక్కడి నుంచి జాతీయ రహదారికి అనుసంధానిస్తూ నాలుగు వరసల రహదారి పూర్తవుతుంది.

ఆర్సెలార్ మిత్తల్, నిప్పన్ స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమం వేదికపై ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిత్తల్‌తో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల మాటామంతి

**ఇది మన ప్రాజెక్టు**

స్టీల్‌ప్లాంట్‌కు 18 నెలల్లోనే భూసేకరణ పూర్తి చేసి, అన్ని అనుమతులూ ఇచ్చాం. భవిష్యత్తులోనూ ఇదే వేగం కొనసాగుతుంది. ఇది మన ప్రాజెక్టు. ఎక్కడ భూసేకరణ చేపట్టినా అభివృద్ధిలో అక్కడి రైతులను భాగస్వాములను చేయాలనే నిబంధన పెట్టుకున్నాం. స్టీల్‌ప్లాంట్‌లో నక్కపల్లి, పాయకరావుపేట, అనకాపల్లి జిల్లా, రాష్ట్ర ప్రజలు, ఇతరులు.. ఇలా ప్రాధాన్యక్రమంలో ఉద్యోగాలు కల్పించాలి. ఉద్యోగాల కోసం ఇక్కడి వారికి ఇప్పటి నుంచే శిక్షణ ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఉక్కు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన రెండు అవగాహన ఒప్పందాలు రాష్ట్రాభివృద్ధిలో కీలకం కానున్నాయి. ఉక్కు రంగంలో యువత చిన్న పరిశ్రమలు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి.

**తిరుగులేని శక్తిగా నక్కపల్లి**

ఆర్సెలార్ మిత్తల్ ప్రపంచంలోనే నంబర్‌వన్ ఉక్కు పరిశ్రమ. రాబోయే రోజుల్లో ఈ ప్లాంట్ వల్ల ఉక్కు రంగంలో నక్కపల్లి తిరుగులేని శక్తిగా తయారవుతుంది. ప్రధాని మోదీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా ఈ పరిశ్రమ రాష్ట్రానికి వచ్చింది. దీనికి అవసరమైన ఇనుప ఖనిజాన్ని (ఐరన్ ఓర్‌ను) పైపులైన్ ద్వారా తీసుకురానున్నారు. ఈ ప్రాజెక్టు సాకారం కావడానికి మంత్రి లోకేశ్, నిప్పన్ స్టీల్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిత్తల్ ఎంతో కృషి చేశారు. మంత్రులు అనిత, టి.జి.భరత్, ఎంపీ సీఎం రమేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ల కృషి అభినందనీయం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకెళ్తున్నాం. ప్రపంచంలో ఇంత వేగంగా భూసేకరణ చేసింది ఏపీ ప్రభుత్వమే. భూములు, నీరు, రవాణా సౌకర్యాలు, అద్భుత మానవ వనరులతో ఏ రంగంలో పెట్టుబడులకైనా దేశంలో మెరుగైన గమ్యస్థానంగా ఏపీ నిలుస్తోంది. ప్రపంచ నాయకులు కొత్త ఆలోచనలతో వచ్చి రాష్ట్రంలో సంపద సృష్టించండి. రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కండి.

**20 నెలల్లో రూ.20.35 లక్షల కోట్ల పెట్టుబడులు**

రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికలకు ముందు నేను, మిత్రుడు పవన్ కల్యాణ్ మాటిచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన సాకారం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. ఏ పని తలపెట్టినా ఎలాంటి షరతులు లేకుండా పవన్ కల్యాణ్ సహకరిస్తున్నారు. 20 నెలల్లో రాష్ట్రానికి రూ.20.35 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి. రాబోయే మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగాలిచ్చే బాధ్యత మాది. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రం సాధించే విజయాలు దేశంలోనే కొత్త ఒరవడిని సృష్టించనున్నాయి. నెల్లూరులో బీపీసీఎల్, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, రాయలసీమలో స్పేస్, ఏరోస్పేస్, డ్రోన్, డిఫెన్స్, ఆటోమొబైల్ పరిశ్రమలు ఏర్పాటవుతాయి.

**ఈ సీజన్‌లోనే అనకాపల్లికి పోలవరం నీరు**

ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఈ సీజన్‌లోనే అనకాపల్లికి పోలవరం నీటిని తీసుకొస్తాం. పర్యాటకం, డేటా సెంటర్లు, ఉక్కు పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, నాలెడ్జ్ ఎకానమీ, లాజిస్టిక్స్, కనెక్టివిటీ.. ఇలా అన్ని రంగాలను అభివృద్ధి చేసి విశాఖను ప్రపంచస్థాయి నగరంగా తయారుచేసే బాధ్యత మాది. రేర్ ఎర్త్ మినరల్స్ హబ్గానూ విశాఖ తయారవుతుంది. శ్రీకాకుళంలో మూలపేట పోర్టు అభివృద్ధి దశలో ఉంది. పలాసలో కార్గో ఎయిర్‌పోర్టు ఏర్పాటును పరిశీలిస్తున్నాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం దాదాపు పూర్తయ్యింది. జులైలో ప్రారంభించనున్నాం.

# దేశంలో పరిశ్రమల ఏర్పాటు కు ఏపీనే బెస్ట్ ప్లేస్ చంద్రబాబు.










- స్టీల్ ప్లాంట్‌కు ఫౌండేషన్ కాదు, స్టీల్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం.
- దేశ ఉక్కు అవసరాలు తీర్చేలా ఏపీ అభివృద్ధి సాధిస్తోంది.
- ఉత్తరాంధ్రకు ఊపు తెచ్చే ప్రాజెక్ట్, రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించే ప్రాజెక్ట్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడి, 1 లక్షకు పైగా ఉద్యోగాలు.
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీ కి ధన్యవాదాలు.

**నక్కపల్లి, పెన్ సత్తా, మార్చి 23:** అనకాపల్లి జిల్లా లో జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదని, స్టీల్ సిటీ నిర్మాణం కోసమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశం లోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం చాలా మంచి పరిణామన్నారు. అనకాపల్లి, ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు పెట్టడానికి ఈ స్టీల్ ప్లాంట్ ఉపకరిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అనే నేను చెబుతున్నా.. పరిశ్రమలకు ఏపీనే బెస్ట్ ప్లేస్ అంటూ సీఎం ప్రకటించారు. సోమవారం అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం లోని నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు శంకుస్థాపన ఘనంగా జరిగింది. కేంద్రమంత్రి హెచ్‌డి కుమార స్వామి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ సంస్థకు చెందిన ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి శంకుపస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును శంకుస్థాపన చేసుకున్నాం అన్నారు. ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్ ను అభినందిస్తున్నానన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం భూమిని ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలిపారు చంద్రబాబు. రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. రూ.1.35 లక్షల కోట్లు పెట్టుబడులు రానున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు జాతీయ స్థాయి లోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా చాలా మంచి పేరుంది. ఇలాంటి సంస్థ ఏపీకి రావడం చాలా మంచి పరిణామం, అందుకే చెబుతున్నాను ఇవాళ జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్ కోసం మాత్రమే కాదు, స్టీల్ సిటీకి జరిగిన శంకుస్థాపన అన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుంది. 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్టర్ ఫర్నెన్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నెస్ నిర్మాణం పూర్తి చేస్తారు. అలాగే జాతీయ రహదారిని అనుసంధానిస్తూ 4 లేన్ల రహదారి కూడా పూర్తి అవుతుంది. పరిశ్రమకు ముడి ఇనుము సరఫరా కోసం పైప్ లైన్ కూడా వేయబోతున్నారు. ఈ ప్లాంట్ కోసం పైప్ లైన్ వేయాలని ప్రధానిని కోరితే వెంటనే అంగీకరించారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపు రేఖలు మారతాయి అని సీఎం చంద్రబాబు చెప్పారు.

అనుమతులు వేగంగా ఇస్తాం... అదే వేగంతో అభివృద్ధి చేయండి.

ఈ పరిశ్రమకు ఇంత వేగంగా భూసేకరణ, అనుమతులను ఒక్క ఏపీ లోనే ఇచ్చాం అన్నారు. దేశంలో పెట్టుబడులకు అత్యంత అనుకూల మైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ అన్నారు. పారిశ్రామిక అనుకూల ప్రభుత్వం రాష్ట్రంలో ఉంది. నిపుణులు, మానవ వనరులు ఏపీకి మాత్రమే సొంతం. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకూ, ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి, తయారీ రంగం వరకూ అన్నింటికీ ఏపీలో మెండైన అవకాశాలు ఉన్నాయన్నారు. కొత్త ఆలోచనలతో వచ్చి అవకాశాలను అందిపుచ్చుకోవాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే నినాదాన్ని విజయవంతం చేస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. 15 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావటం దేశంలో ఇదే తొలిసారి. బీపీసీఎల్ సహా పెద్ద పెద్ద పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 20 నెలల్లోనే రాష్ట్రానికి 20.35 లక్షల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. విశాఖ ఎకనామిక్ రీజియన్ నాలెడ్జి ఎకానమీ, పోర్టులు, స్టీల్, డేటా సెంటర్లు, ఐటీ సెంటర్లు ఇలా కీలకమైన కేంద్రంగా విశాఖ మారుతోంది. టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు పెట్టుబడి పెడుతున్నాయి. రేర్ ఎర్త్ మినరల్ హబ్‌గా ఉత్తరాంధ్ర మారుతుంది. పరిశ్రమలకు అవసర మైన నీటిని పోలవరం ద్వారా అందిస్తాం. కొత్తగా పోర్టులు, ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. ఉత్తరాంధ్రలో మూలపేట పోర్టు, జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభిస్తాం. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునేందుకు సహకారం ఇస్తాం. ఈ పరిశ్రమ నిర్మాణంలో రైతులు తమ భూములను త్యాగం చేశారు. వారికి సహకారం అందించాలి. ఉక్కు పరిశ్రమకు అవసర మైన నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌ను ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు. మొదటిగా అనకాపల్లి జిల్లా యువతకు ఈ పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించాలి. ఆవిష్కరణల కోసం మెటలర్జీ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేస్తున్నందుకు అభినందనలు అని ముఖ్యమంత్రి అన్నారు.



అభివృద్ధి చేస్తామని చెప్పాం... చేసి చూపిస్తున్నాం.


ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే ఈ ప్రాజెక్టు సాకార మైంది. రాష్ట్రం పై ప్రధాని చూపిస్తున్న అభిమానానికి ఈ వేదిక పైనుంచి మరోసారి కృతజ్ఞతలు చెబుతున్నా. ప్రధాని మోదీ చెప్పిన చిప్ టూ షిప్ తయారీ విధానానికి ఏపీ తిరుగులేని వేదిక. ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో నేడు ఈ పరిశ్రమ రాష్ట్రానికి వచ్చింది. డబుల్ ఇంజన్ సర్కార్ విజయం ఇది. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేస్తామని నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన చేసి చూపిస్తున్నాం. ఏ పని తలపెట్టినా సంపూర్ణ మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్ ను అభినందిస్తున్నా. మంత్రి లోకేష్ పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు అని సీఎం చెప్పారు.

నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఒప్పందం.

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో రెండు వేర్వేరు ఒప్పందాలను ఆర్సెలార్ మిట్టల్- నిప్పన్ స్టీల్ సంస్థ చేసుకున్నాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా స్థానిక యువతకు నైపుణ్యాలు కల్పించేలా ఒక ఒప్పందం, ఆధునిక ఉత్పత్తి సామర్ధ్యాల పై సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు మరో ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక మెటలర్జికల్ ఇనిస్టిట్యూట్ ద్వారా యువతకు మెరుగైన నైపుణ్యం, తయారీ సామర్ధ్యాలను కల్పిస్తామని ఆర్సెలార్ మిట్టల్ -నిప్పన్ స్టీల్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ప్రకటించారు.

ఎక్స్ పీరియన్స్ జోన్ సందర్శన.

శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అదే ప్రాగంణంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పీరియన్స్ జోన్ ను ముఖ్యమంత్రి సందర్శించారు. సీఎంతోపాటు కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాస వర్మ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ జోన్ ను సందర్శించారు. ఏఎం-ఎన్ఎస్ ఇండియా ప్లాంట్ కు సంబంధించిన వివరాలు, ఉక్కు రంగంలో ఏఎం- ఎన్ఎస్ ఇండియా సంస్థ ప్రగతి వంటి అంశాల పై ప్రదర్శించిన వీడియోలను తిలకించారు. దశల వారీగా ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ మీనియేచర్ ను సీఎం, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి జిల్లా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఆర్సెలార్ మిట్టర్ ఎగ్జిక్యూటీవ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఆర్సెలార్ మిట్టల్ సీఈఓ ఆదిత్య మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.








































# 365 రోజుల పాటు సాగునీరు అందించడమే తన జీవిత లక్ష్యం





దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

**దెందులూరు, పెన్ సత్తా, మార్చి 23:** నియోజకవర్గం లోని రైతులకు 365 రోజుల పాటు సాగునీరు అందించడమే తన లక్ష్యం, జీవితానికి సార్ధకత అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అందుకోసమే రూ.280 కోట్ల రూపాయలు వెచ్చించి పోలవరం రైట్ మెన్ కెనాల్ ద్వారా అనేక గ్రామాలకు ఇంటింటికి త్రాగు నీటితో పాటు సాగు నీరును 365 రోజులు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. రాబోయే సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో చర్చించి వారి సహకారంతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఈ బృహత్తర ప్రాజెక్టును పూర్తి చేసి దెందులూరు నియోజకవర్గం లోని రైతాంగానికి సుభిక్షంగా సాగునీరు అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. సోమవారం పెదవేగి మండలం దిబ్బ గూడెం, లక్ష్మీపురం, న్యాయంపల్లి , మొండూరు గ్రామాల్లోని పోలవరం రైట్ మెన్ కెనాల్ పరివాహక పలు గ్రామాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని, నీటిపారుదల శాఖ, గ్రామీణ నీటి సరఫరాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నూతనంగా చేపట్టబోతున్న ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా దెందులూరు చింతమనేని మాట్లాడుతూ గతంలో పోలవరం ప్రాజెక్టు రైట్ మెన్ కెనాల్ నిర్మాణం చేపట్టినప్పుడు పెదవేగి మండలం లోని దిబ్బగూడం పంచాయతీ రెండు ముక్కలుగా విడిపోయిందని అన్నారు. మొదట్లో జరిగిన ప్రణాళికల్లో ఈ అంశాలు లేకపోయినప్పటికీ కూడా అప్పట్లో రైతులందరినీ ఒప్పించి హైకోర్టులో ఉన్న కేసులను విత్ డ్రా చేయించి ఆనాటి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా ఈ రెండు గ్రామాలకు బ్రిడ్జిలు కూడా మంజూరు చేసి నిర్మాణం చేస్తామని అనాడు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు 2019 లో ప్రభుత్వం మారినప్పుడు అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వల్ల ఈ ప్రాజెక్టు పూర్తిగా నిర్వీర్యం అయిందని, ప్రాజెక్టుతో పాటు లిఫ్టు పనులు గాని, బ్రిడ్జి నిర్మాణ పనులు గాని, కెనాల్ పనులు గాని ముందడుగు వేయక ప్రాజెక్టు లక్ష నిర్వీర్యమైయింది అని తెలిపారు. అందువల్ల కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మరోసారి ఈ బ్రిడ్జి నిర్మాణం కి చర్యలు చేపట్టామని, ఈ వేసవిలోనే బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టి, త్వరలోనే బ్రిడ్జిని కూడా ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు చేపట్టి, బ్రిడ్జిను గ్రామానికి అంకితం చేస్తామని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. అదే విధంగా పెదవేగి మండలం లోని పలు గ్రామాల్లో సుదీర్ఘకాలంగా గ్రౌండ్ వాటర్ నిల్వలు తగ్గిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వారందరికీ శాశ్వతంగా పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు అందించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు.

కొంత మంది రాజకీయ దళారులు తమ పొట్టకూటి కోసం, తామే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామంటూ కొందరిని తప్పుదోవ పట్టిస్తూ, మభ్యపెడుతున్నారని, అయితే ఏ అభివృద్ధి కార్యక్రమ మైనా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతుందే తప్ప ప్రజలను మభ్యపెట్టే కొందరు రాజకీయ దళారులు, పొట్టకూటి కోసం వచ్చే వాళ్ళ వల్ల కాదని, అది వారి తరం కూడా కాదని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పోలవరం కుడి కాలువ, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# అక్షరం కదిలించింది.. పొంగులేటి స్పందించారు!

- పత్రికా కథనానికి మంత్రి మెరుపు స్పందన..
- దివ్యాంగ బాలుడి కుటుంబానికి 'డబుల్ బెడ్ రూమ్' ఇల్లు మంజూరు
- గంటల వ్యవధిలోనే పట్టా అందజేత..

**ఖమ్మం పెన్ సత్తా, మార్చి 23:** నిజమైన ప్రజా నాయకుడు అంటే ప్రజల కష్టాలను చూసి కరగడమే కాదు.. ఆ కష్టాన్ని తీర్చడంలో మెరుపు వేగం ప్రదర్శించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలానికి చెందిన ఓ నిరుపేద దివ్యాంగ బాలుడి కుటుంబం అద్దె ఇల్లు దొరకక పడుతున్న నరకయాతనపై ఓ పత్రికలో ప్రచురితమైన కథనం మంత్రిని తీవ్రంగా కలచివేసింది. వార్త చూసిన నిమిషాల వ్యవధిలోనే ఆయన యంత్రాంగాన్ని పరుగులు తీయించి, ఆ కుటుంబానికి 'అభయహస్తం' అందించారు.

**అజయ్ దీనస్థితిపై చలించిన 'ప్రజాపక్షపాతి'..**

మెదడు ఎదుగుదల లేక 18 ఏళ్లుగా మంచానికే పరిమితమైన కుమారుడు అజయ్‌ను సాకుతున్న రాయల రమేష్, సులోచన దంపతుల దీనస్థితిని వార్త కథనం ద్వారా తెలుసుకున్న మంత్రి పొంగులేటి... నిబంధనల సాకులు చెప్పి ఆ తల్లిదండ్రుల కన్నీటిని నిర్లక్ష్యం చేయొద్దు.. మానవత్వంతో ఆలోచించి వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయండని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

**మెరుపు వేగంతో 'పట్టా' మంజూరు..**

సాధారణంగా ప్రభుత్వ ఫైళ్లు కదిలేందుకు పట్టే కాలాన్ని పక్కనపెట్టి, మంత్రి పొంగులేటి తనదైన శైలిలో 'మెరుపు వేగంతో' నిర్ణయం తీసుకున్నారు. మంత్రి స్వయంగా పర్యవేక్షించడంతో రెవెన్యూ అధికారులు యుద్ధప్రాతిపదికన కదిలారు. మంత్రి ఆదేశించిన కొద్ది గంటల్లోనే అన్ని రకాల విచారణలు పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తూ పట్టాను సిద్ధం చేశారు. స్థానిక అధికారులు స్వయంగా అజయ్ దంపతుల చేతికి మంజూరు పత్రాన్ని (పట్టా) అందజేశారు.



**ఏళ్ల వ్యథకు ముగింపు..**

"లోకం మమ్మల్ని చూసి తలుపులు మూసుకున్నా, మా పొంగులేటి అన్న మా కోసం ఇంటి తలుపులు తెరిచారు" అని అజయ్ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి అందని గూడు, మంత్రి పొంగులేటి చేసిన ఒక్క ఫోన్ కాల్‌తో గంటల వ్యవధిలోనే సాకారం కావడం గమనార్హం. సమస్య ఏదైనా, అది తన దృష్టికి వస్తే పరిష్కారం అయ్యే వరకు నిద్రపోని మంత్రి పొంగులేటి 'ప్రజాపక్షపాత' వైఖరిపై జిల్లా వ్యాప్తంగా సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# భద్రకాళి అమ్మవారికి ఐదవ రోజు వసంత నవరాత్రి మహోత్సవములు

**పెన్ సత్తా, మార్చి 23:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజు కార్యక్రమాలలో (దివి 23-03-2026 సోమవారం) భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జనహనామార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష కరవీర (గులాబిరంగు గన్నేరు) పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా శ్రీ కుందూరు అనిల్ రెడ్డి- అనిత దంపతులు వ్యవహరించారు

దేవస్థానమును సందర్శించు భక్తుల దాహార్తి తీర్చుటకు వరంగల్ మార్వాడీ మిత్ర మండలి

సభ్యులు శ్రీయుతులు అర్జున్, ఉత్తమ్, ముఖేష్, రమేష్, దినేష్, హితేష్, భరత్, వినయ్ కేతారాం, క్రైలేష్, సురేష్లు 50 కూల్ వాటర్ క్యాన్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీతకు ధర్మకర్తలు శ్రీ తౌనుపునూరి వీరన్న, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరి రామేశ్వర్రావు, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, శ్రీ అనంతుల శ్రీనివాస్, శ్రీ శ్రీధర్రావుల సమక్షమున అందజేశారు



భద్రకాళి దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం ఈరోజు నుండి జరుగుతుంది

ఈ రోజు దేవాలయ హుండీ లెకింపు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ హుండీ పర్యవేక్షణ ఖమ్మం జిల్లా సహాయ కమీషనర్ శ్రీ ఎం. వీరస్వామి ఆధ్వర్యవమున నిర్వహించబడింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డావ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీయుతులు శ్రీ తౌనుపునూరి వీరన్న, శ్రీ ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, శ్రీ బింగి సతీష్, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, శ్రీ పాలడుగుల ఆంజనేయులు, శ్రీ అనంతుల శ్రీనివాస్, శ్రీముగా శ్రీనివాసరావు, శ్రీ శ్రీధర్రావు, ఎక్స్ అఫీషియో మెంబర్ శ్రీ పార్నంది నర్సింహమూర్తి మరియు శ్రీ లక్ష్మివెంకటేశ్వర, శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణలో ఫోటో ఆవిష్కరణ.




**చింతకాని పెన్ సత్తా, మార్చి 23:**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ బోనకల్ రోడ్డు ఖమ్మం వారి ఆధ్వర్యంలో సీతంపేట పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు లక్ష్మీ నరసింహ స్వామి వారి ఫోటో ఆవిష్కరణ పూజా కార్యక్రమం పానకం వితరణ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కడవెండి శ్రీనివాస్ అమృత హస్తములతో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆర్య వైశ్య సమాజం సభ్యులతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ,జిల్లా కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, ఆర్యవైశ్య మహాసభ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ తేలుకుంట్ల ధనంజయరావు, చింతకాని ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు నాగు బండి వెంకటనారాయణ. కొదుమూరు భద్రయ్య, డోకు పూర్తి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కపుడి వెంకటికి నివాళులర్పించిన నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ కమిటీ

ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు.



**చింతకాని పెన్ సత్తా, మార్చి 23:**మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామానికి చెందిన మార్కపుడి వెంకటి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి దిశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటి కుటుంబ సభ్యులుకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో.. చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి &జోనల్ ఇంచార్జ్ శ్రీ కూరపాటి కిషోర్ , చింతకాని గ్రామ సర్పంచ్ శ్రీ కిలారు మనోహర్ బాబు, చింతకాని మండల పిఏసిఎస్ మాజీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి , నాగిలిగొండ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, వార్డు నెంబర్లు పామర్తి రామకృష్ణ, చాట్ల నాగరాజు, కిసాన్ సెల్ అధ్యక్షుడు మద్దిని లక్ష్మయ్య గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంది వీరభద్రం,పి.మురళి ,మార్కపూడి వెంకటి, ఇమ్మడి శ్రీను, చాట్ల వెంకటి, ఎర్ర వెంకయ్య, పంది నాగరాజు, షేక్ బాషా, చాట్ల కృష్ణ, మార్కపూడి కుటుంబరావు, ఆదూరి. సైదులు. తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా విజేతలకు బహుమతుల పంపిణీ




**ఖమ్మం కల్చరల్ పెన్ సత్తా, మార్చి 23:** నగరంలోని బోనకల్ రోడ్డు శ్రీరాం హిల్స్ లోని ఎస్ ఆర్ కాంప్లెక్స్ లో హైదరాబాద్‌కు చెందిన 'స్పార్కా జ్యువల్స్' ఆధ్వర్యంలో ఈ నెల 21,22వ తేదీల్లో నిర్వహించిన 'స్వర్ణ ఉత్సవం' ప్రదర్శన ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీడ్రా విజేతలకు సోమవారం నగదు బహుమతులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అందజేశారు.

వినియోగదారులకు చేరువగా వినూత్న డిజైన్లు..

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ జ్యువెలరీ సంస్థ స్పార్కా వారు ఖమ్మం నగర వాసుల కోసం ప్రత్యేకంగా ఈ ప్రదర్శనను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, సరికొత్త మోడళ్లు, ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన ఆభరణాలను అందుబాటులోకి తీసుకువచ్చారని కొనియాడారు. కేవలం వ్యాపారమే కాకుండా, లక్కీడ్రా ద్వారా వినియోగదారులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందించడం సంతోషకరమన్నారు. ఇలాంటి ప్రదర్శనలు స్థానిక ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణాలను ఎంచుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తాయని ఆయన వివరించారు.

లక్కీడ్రా విజేతలు వీరే..

లక్కీడ్రాలో శ్రీరాం హిల్స్‌కు చెందిన వై. కృష్ణ ప్రసాద్ ప్రథమ బహుమతిగా రూ. 25,111 నగదును అందుకోగా, ఎ. వరలక్ష్మి ద్వితీయ బహుమతిగా రూ. 15,111 నగదును గెలుచుకున్నారు.

## ఘనంగా 95వ భగత్ సింగ్ వర్ధంతి.



**వలిగొండ మండలం పెన్ సత్తా, మార్చి 23:**వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్యం కోసం చిరుప్రాయంలో ఉరి కంభమెక్కి తమ ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అంకిత్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మార్చి 23:,** కొత్తగూడెం పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ హై స్కూల్, సెయింట్ మేరీస్ హై స్కూల్, బాబు క్యాంపు పీఎం శ్రీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. త్రాగునీరు, విద్యుత్, సరైన కూర్చునే ఏర్పాట్లు, గదుల పరిశుభ్రత, ప్రశాంత వాతావరణం వంటి అంశాలను పరిశీలించి, అవసరమైన చోట్ల తక్షణమే మెరుగులు చేర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయగల వాతావరణాన్ని కల్పించాలన్నారు.

పరీక్షల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎలాంటి అక్రమాలు, మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో నియమించిన ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. పరీక్షల పారదర్శకతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 (బి) అమలు, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై కూడా కలెక్టర్ సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అనవసరంగా గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవాలని, బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నియంత్రించాలని అధికారులకు సూచించారు.

ఈ తనిఖీలలో భాగంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కాలరీస్ హై స్కూల్ సహా అన్ని పరీక్షా కేంద్రాల్లో 100 శాతం హాజరు నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ తనిఖీలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే, ప్రభుత్వ లక్ష్యం.

- **దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**



**చేగుంట / పెన్ సత్తా, మార్చి 23:** రైతుల సంక్షేమం కోసం ప్రజాపాలన ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు. సోమవారం అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సిద్దిపేటలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా రైతు భరోసా నిధులను విడుదల చేశారని ఆయన చెప్పారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజాపాలన ప్రభుత్వం ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, గృహ నిర్మాణాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సన్నబియ్యం పథకం, రేషన్ కార్డుల వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోందని పేర్కొన్నారు.ం

## శ్రీ సాధన డిగ్రీ కళాశాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

- **30 వేల రూపాయలు ఇస్తేనే మెమోలు ప్రజావాణిలో ఫిర్యాదు**



**చేగుంట: పెన్ సత్తా, మార్చి 23:**చేగుంట మండలంలోని శ్రీ సాధన డిగ్రీ కళాశాల యాజమాన్యం తమను వేధిస్తోందని 11 మంది విద్యార్థులు ప్రజావాణిలో అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వారు కాలేజీలో చేరే సమయంలో కేవలం స్కాలర్షిప్ మాత్రమే తీసుకుంటామని చెప్పి, ఇప్పుడు ఒక్కొక్కరికి రూపాయలు 30,000 చెల్లిస్తేనే ఒరిజినల్ మెమోలు ఇస్తామని మొండికేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లలను ప్రభుత్వం కాలేజీపై చర్యలు చేపట్టి మా సర్టిఫికెట్లను మాకు ఇప్పించి న్యాయం చేయాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరారు,

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి.



- **జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మార్చి 23:** జిల్లా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటల దిగుబడులను గణనీయంగా పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. సోమవారం రామవరం కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంట వ్యాధి నివారణకు సంబంధించి నిర్వహిస్తున్న జాతీయ ఉచిత టీకాల కార్యక్రమంపై అవగాహన కల్పించే గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి టీకాల కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.

కిసాన్ మేళా సందర్భంగా వ్యవసాయం, కృషి విజ్ఞాన కేంద్రం, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి సమగ్రంగా పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంటల నిర్వహణ విధానాలు, వ్యవసాయ యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలు, నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా ముచ్చటించి వారి సమస్యల ను తెలుసుకుని, సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ మరియు ఆధునిక పద్ధతులను అనుసరించడం అత్యవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులను రైతులు స్వీకరించి, ఆధునిక విధానాల ద్వారా ఖర్చులను తగ్గిస్తూ దిగుబడులను పెంచుకోవచ్చని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రవేత్తల సలహాలు, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంట మార్పిడి విధానాలను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సంప్రదాయ వ్యవసాయంతో పాటు వాణిజ్య పంటల సాగు, మిశ్రమ పంటల విధానం, పశుసంవర్ధక రంగాన్ని అనుసంధానం చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం పెంపొందించుకోవచ్చని వివరించారు.

ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కిసాన్ మేళా నిర్వహించబడిందని, రైతులకు ఒకే వేదికపై ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ మేళా ద్వారా రైతులు కొత్త పద్ధతులను నేర్చుకుని వాటిని తమ పొలాల్లో అమలు చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, త్రీ ఇంక్లైన్ సర్పంచ్ ఈసం ప్రవల్లిక, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్, ఆత్మ చైర్మన్లు వీరభద్ర రావు, బుచ్చిబాబు, బోడా మంగీలాల్, శాస్త్రవేత్తలు, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కపుడి వెంకటి కి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు....



**చింతకాని పెన్ సత్తా, మార్చి 23:**ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన చింతకాని మండలం, నాగిలిగొండ గ్రామానికి చెందిన మార్కపుడి వెంకటి (వెంకటేశ్వర్లు) దశదినకర్మలో పాల్గొని, నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు. పగిడిపల్లి రవీంద్ర, చాట్ల రాజేష్, వేల్పుల హరికృష్ణ, గుండ్ల రాంబాబు, జొన్నలగడ్డ పుల్లారావు, ప్రభాకర్

## 141 బేటాలియన్ లో ఘనంగా పౌర కార్యాచరణ కార్యక్రమం..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మార్చి 23:**భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డు లో గల 141 బేటాలియన్ లో పౌర కార్యాచరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 141 బెటలియాన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ అధ్యక్షతన జరిగింది. పౌర కార్యచరణ కార్యక్రమంలో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వీటిలో బేసిక్ కంప్యూటర్ కోర్సులు (ఐజూ/డేటా ఎంట్రీ ), డిప్లొమా ఇన్ డెస్క్ టాప్ పబ్లిషింగ్ (డీటీపీ ), మరియు జీఎస్టీ తో కూడిన ట్యాలీ అకౌంటింగ్ సాఫ్ట్వేర్ వంటివి ఉన్నాయి. కొవ్వొత్తుల తయారీ, అగరుబత్తి తయారీ, బార్ బెండింగ్ మరియు స్టీల్ ఫిక్సింగ్, డిటర్జెంట్ మరియు ఫినైల్ తయారీ మొదలైన వాటిలో శిక్షణ పొందారు. శిక్షణ పొందిన 42 మంది అభ్యర్థులకు 141 బెటాలియన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ చేతుల




మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ రితేష్ ఠాకూర్ పాల్గొన్న వారందరి కృషిని అభినందించి, స్వావలంబన మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధి కోసం తాము పొందిన నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని వారిని ప్రోత్సహించారు.

## పంట మార్పిడి పై రైతులకు శిక్షణ కార్యక్రమం



**చింతకాని పెన్ సత్తా, మార్చి 23:ప్రతినిధి.**చింతకాని మండలం బస్వాపురం గ్రామంలోని రైతు వేదికలో పంట మార్పిడి పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని అఖిల భారత సమగ్ర వ్యవసాయ పరిశోధన విభాగం, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డావ ఎం.డి. లతీఫ్ పాషా సమగ్ర వ్యవసాయ పద్ధతులపై రైతులకు వివరణ ఇచ్చారు. ప్రధాన శాస్త్రవేత్త (ఆపరాలు) డావ కె. రుక్మిణీ దేవి పప్పు దినుసులైన పెసర, మినుము పంటలలో మెరుగైన రకాలు, యాజమాన్య విధానాలపై వివరించారు. శాస్త్రవేత్త నాగజ్యోతి వివిధ పంటల్లో సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.అలాగే కె.వి.కె. శాస్త్రవేత్త డావ వి. చైతన్య ఉద్యాన పంటల యాజమాన్య పద్ధతులపై సూచనలు ఇచ్చారు. డావ కె. శ్రీధర్ యాసంగి సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు మార్గనిర్దేశనం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు, మండల వ్యవసాయ అధికారిణి మానస, వ్యవసాయ విస్తరణ అధికారిణి ఆయేషా, పరిశోధన సిబ్బంది వినయ్, సాయి బాబా, అభ్యుదయ రైతు ఆవుల తిరుపతయ్యతో పాటు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

# చిన్నారికి ఆశీర్వచనాలు.



**చింతకాని పెన్ సత్తా, మార్చి 23:**లండన్ లో నివాసం ఉంటున్న చిల్లంకూరి మోహన్ రావు ,మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన అంబటి సైదేశ్వర్ రావు, భద్రమ్మ ల కూతురు వాణి ల చిన్న కుమారుడు దేవాన్ష్ పెనుగ్రంచిప్రోలు లో జరిగిన పుట్టు వెంట్రుకల వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన నాగులవంచ గ్రామస్తులు వంకాయలపాటి సత్యనారాయణ, సుజాత , అంబటి శాంతయ్య, చావా అరుణ్ కుమార్,ఆలిస్యం బసవయ్య, అంబటి సత్యనారాయణ, కొమ్మినేని వెంకటేశ్వరరావు, సామినేని బాబురావు, అంబటి లచ్చయ్య,చల్లా పురుషోత్తం, మండేపూడి మదన్, నల్లమోతు ప్రభాకర్, నెల్లూరి రమేష్, నన్నకఅప్పారావు, గువ్వల విరదాస్, చింతనిప్పు నరసింహారావు , ముప్పిడి వెంకటేశ్వర్లు , ఇమ్మడి కాశయ్య , తోటకూరి చిన్న, గింజుపల్లి బాలకృష్ణ, ఆలస్యం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు, ఘన నివాళులు అర్పించిన తపస్



**చేగుంట: పెన్ సత్తా, మార్చి 23:** చేగుంట మండలం, (తపస్) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ వీరులుగా గుర్తింపు పొందిన భగత్ సింగ్, రాజ్‌గురు మరియు సుఖ్‌దేవ్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారికి నివాళులు అర్పించిన, చేగుంట తపస్ నాయకులు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజగుర్, సుఖ్ దేవ్ లను 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసింది అని, దేశం కోసం వారు చేసిన ప్రాణత్యాగానికి గుర్తుగా భారతదేశంలో ప్రతి ఏటా మార్చి 23వ తేదీని 'షహీద్ దివస్' (అమరవీరుల దినోత్సవం) గా జరుపుకుంటాం అని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని దేశభక్తిని కలిగి ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, వేముల శ్రీనివాస్,సిఆర్పి రమేష్, తదితరులు పాల్గొన్నారు,

## బస్వపురం గ్రామంలో ఘనంగా 95వ భగత్ సింగ్ వర్ధంతి.



**చింతకాని పెన్ సత్తా, మార్చి 23:**విప్లవ వీరుడు కామ్రేడ్ సాహిద్ భగత్ సింగ్ గారి 95వ వర్ధంతి సందర్భంగా చింతకాని మండలం బస్వాపురం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అనంతరం జరిగిన గ్రామ శాఖ సమావేశాలు మాట్లాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రసాల మెహనరావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల సహాయ మార్గం శ్రీను సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బద్దెల నర్సింహరావు గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహారావు గ్రామ ఉప సర్పంచ్ చంద్రగాని నర్సింహారావు గ్రామ నాయకులు మావిడాల యల్లాద్రి గోవింద్రరావు పెద్ద వెంకటి పెద్ద యల్లాద్రి రసాల హనుమంతరావు పూలవా వెంకయ్య తదితరులు పాల్గొన్నారులి

# తిరుగులేని శక్తిగా భారత్... అమెరికా మ్యాగజైన్ వెల్లడి




గత కొన్నేళ్లుగా భారత ఆర్థికవ్యవస్థ అత్యంత వేగవంతమైన వృద్ధిని సాధిస్తోంది. ముఖ్యంగా మనదేశ ఆర్థిక వృద్ధిని ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో అమెరికాకు చెందిన మ్యాగజైన్ 'వాషింగ్టన్ ఎగ్జామినర్' భారత్‌కు సంపన్న దేశంగా ఎదిగే సామర్థ్యం అత్యధికంగా ఉందని అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే 2047 నాటికి ఇది సాధ్యమని మ్యాగజైన్ తన నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా ప్రపంచదేశాలు భారత్‌ను ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా చూస్తున్నాయని వెల్లడించింది. వాషింగ్టన్ ఎగ్జామినర్ నివేదిక కీలక అంశాలను ప్రస్తావించింది. ప్రధానంగా గడిచిన రెండు దశాబ్దాలను పరిగణలోకి తీసుకుని, 2003 నుంచి దేశ ఆర్థికవ్యవస్థ సగటు వార్షిక వృద్ధి రేటు 7 శాతానికి పైగా ఉందని పేర్కొంది. రాబోయే మరో 20 ఏళ్ల వరకు ఇదే వృద్ధి వేగాన్ని కొనసాగిస్తే దేశ తలసరి జీడీపీ 15,000 డాలర్లను దాటుతుంది. తద్వారా భారత్ అధిక-ఆదాయ పరిమితిని దాటేస్తుంది. దీనివల్ల భారత్ మిడిల్-ఇన్‌కమ్ ట్రాప్ నుంచి బయటపడుతుంది. ఈ స్థాయి వృద్ధితో మధ్య-ఆదాయ ట్రాప్‌లో చిక్కుకున్న బ్రెజిల్, దక్షిణాఫ్రికా, తుర్కియే వంటి ఆర్థిక వ్యవస్థలను భారత్ అధిగమించే అవకాశాలు ఉన్నాయి. భారతదేశ వృద్ధి అవకాశాలకు అనుకూలంగా అధిక జనాభా, పెరుగుతున్న సాంకేతికత వినియోగం, పాలసీలు వంటివి మద్దతునిస్తున్నాయని వాషింగ్టన్ ఎగ్జామినర్ తెలిపింది. ముఖ్యంగా యువత భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. అమెరికా, చైనాల కంటే భారత్‌లో ఎక్కువ యువత ఉంది. వచ్చే దశాబ్దాల్లో గణనీయమైన సంఖ్యలో యువత శ్రామిక శక్తిలో ప్రవేశించనుంది. దీనివల్ల ఉత్పాదకత పెరుగుతుంది. ఈ ధోరణి పటిష్టమైన దేశీయ మార్కెట్‌ను ఇస్తుంది. వృద్ధి కోసం ఎగుమతులపై ఆధారపడే పరిస్థితి ఉండదు. ఈ ప్రయోజనాలను పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ప్రస్తుతం దేశంలో రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ కారిడార్ల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఫలితంగా దేశంలో మరింత సమర్థవంతమైన రవాణా వ్యవస్థ సరఫరాను బలోపేతం చేస్తుందని నివేదిక వివరించింది.

# అమెరికాకు నిలిచిన మసాలా ఎగుమతులు




అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధోన్మాదం భారత ఎగుమతులను తీవ్ర ప్రభావితం చేస్తోంది. భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతులు స్తంభించాయి. భారత్ నుండి ఏటా సుమారు 500 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.4700 కోట్లు) విలువైన మసాలా దినుసులు అమెరికాకు ఎగుమతి అవుతుండగా.. ప్రస్తుత అనిశ్చితి వల్ల అక్కడి కొనుగోలుదారులు కొత్త ఆర్డర్లు ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏటా నవంబర్ నెలలో ఎగుమతిదారులు, కొనుగోలుదా రులు ప్రాథమిక ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, ప్రస్తుతం షిప్పింగ్ మార్గాల్లో అంతరాయం, పెరిగిన బీమా ప్రీమియంలు, యుద్ధ రిస్క్ సర్‌ఛార్జీల కారణంగా కొనుగోలుదారుల నుండి ఎటువంటి స్పందన రావడం లేదని ఎగుమతిదారులు వాపోతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మసాలా దిగుమతుల సాగు విస్తీర్ణం 5.09 మిలియన్ హెక్టార్లకు లేదా 1.4 శాతం పెరిగి ఉత్పత్తి 12.99 మిలియన్ టన్నులకు చేరుకున్నప్పటికీ, ఎగుమతులు నిలిచిపోవడంతో దేశీయంగా మిగులు నిల్వలు పెరిగి ధరలు పడిపోయే ప్రమాదం ఉందని ఈ రంగం నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మిరియాలు, యాలకులు, మిరపకాయలు, ధనియాలు, కరివేపాకు పొడి వంటి ఉత్పత్తుల ఎగుమతులపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. యుద్ధం కారణంగా సముద్ర మార్గాల్లో రవాణా ఖర్చులు భారీగా పెరగడం మరియు కంటైనర్ల కొరత ఏర్పడటంతో ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్లను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి అమెరికా కొనుగోలుదారుల నుండి ఎటువంటి ఆర్డర్లు లేవు. ఇది ఎగుమతిదారులలో ఆందోళన కలిగిస్తోంది. అనిశ్చితి, రవాణా ఇబ్బందుల వల్ల రైతులు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి" అని ఓ ఎగుమతిదారు తెలిపారు.

# ప్రపంచ వ్యాప్త ద్రవ్యోల్బణ సెగలే..!




పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం ఎగిసే అవకాశం ఉందని ఎస్‌బిఐ రీసెర్చ్ తన నివేదికలో వెల్లడించింది. యుద్ధం ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తే మరింత ద్రవ్యోల్బణ అలజడికి కారణం కావచ్చని హెచ్చరించింది. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో ప్రపంచ ఇంధన రంగం, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపవచ్చని నివేదిక పేర్కొంది. అయితే పశ్చిమాసియా ఘర్షణలు భారత్‌పై పెద్ద ప్రభావం చూపకపోవచ్చని తప్పుడు తడకగా రిపోర్ట్ ఉండటం గమనార్హం. బ్యారెల్ చమురు ధర 110 డాలర్లు దాటడంతో భారత ఇంధనం, రవాణపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. గ్యాస్ కొరతతో అనేక కంపెనీలు మూతపడుతున్నాయి. మరోవైపు యుద్ధం ప్రభావంతో డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డ్ కనిష్టం 94 చేరువలో నమోదయ్యింది. ఎగుమతులు పడిపోతున్నాయి. అయినప్పటికీ యుద్ధ ప్రభావం అంతంతే అంటూ ఎస్‌బిఐ నివేదిక పేర్కొనడం సంస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తోంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరిగితే ఇంధన మార్కెట్లు, అంతర్జాతీయ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థల్లో అస్థిరత ఏర్పడవచ్చని రిపోర్ట్ పేర్కొంది. ఒకవేళ ఈ సంఘర్షణ దీర్ఘకాలం కొనసాగితే.. ముడి చమురు ధర ప్రతీ 10 డాలర్లు పెరిగినప్పుడు.. భారత కరెంట్ అకౌంట్ లోటు (సిఎడి) 36 బేసిస్ పాయింట్లు, ద్రవ్యోల్బణం 35-40 బేసిస్ పాయింట్లు పెరిగే ప్రమాదం ఉందని నివేదిక అంచనా వేసింది.

# ఓఎఫ్ఎస్ మార్గంలో ఐడీబీఐ బ్యాంక్ వాటా విక్రయం!




ఎల్ఐసీ నియంత్రణలోని ఐడీబీఐ బ్యాంక్‌లో కొంత వాటాను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో విక్రయించడం ద్వారా పబ్లిక్ షేర్ హోల్డింగ్ పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఐడీబీఐ బ్యాంక్‌లో పబ్లిక్ వాటా 5.29 శాతం మాత్రమే ఉంది. మిగతా షేర్లలో ఎల్ఐసీ వద్ద 49.24 శాతం, ప్రభుత్వం వద్ద 45.48 శాతం వాటాలున్నాయి. ఈ నెల ప్రారంభంలో ప్రభుత్వం, ఎల్ఐసీ కలిసి తమ వద్ద ఉన్న వాటాల్లో 60.72 శాతాన్ని విక్రయించేందుకు ఆర్థిక బిడ్లను ఆహ్వానించాయి. అయితే ఇద్దరు కొనుగోలుదార్ల నుంచి వచ్చిన బిడ్లు రిజర్వ్ ధర కంటే తక్కువగా ఉండటంతో విక్రయ ప్రతిపాదనను రద్దు చేశాయి. ఫ్రీ-ఫ్లోట్ మార్కెట్ తక్కువగా ఉండటంతో బ్యాంక్ సరైన మార్కెట్ విలువ బయటకు రావడం లేదని, ప్రస్తుతం ఉన్న 5.29 శాతం పబ్లిక్ వాటాను 10 లేదా 15 శాతానికి పెంచడం ద్వారా కచ్చితమైన షేరు విలువను వెలికి తీయొచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రద్దు చేసిన విక్రయ ప్రతిపాదన ప్రకారం.. ప్రభుత్వం, ఎల్ఐసీ తమ వద్ద ఉన్న 30.48 శాతం, 30.24 శాతం వాటాలను తగ్గించుకోవాలని భావించాయి. దీంతో ఓఎఫ్ఎస్ అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## 1,481 పాయింట్లు పతనమైన సెన్సెక్స్




భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలోనే భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల లోని ప్రతికూల పవనాలకు తోడు దేశీయంగా నెలకొన్న ఆందోళనలతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. దీంతో సోమవారం ఉదయం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 1,481.95 పాయింట్లు పతనమై 73,051.01 వద్ద ట్రేడవుతుండగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 415.95 పాయింట్లు కోల్పోయి 22,698.55 వద్ద కొనసాగుతోంది. ఈ ఆకస్మిక పతనంతో ఇన్వెస్టర్ల సంపద లక్షల కోట్లలో ఆవిరైపోయింది. మార్కెట్ పతనానికి మధ్యప్రాచ్యంలో ముదురుతున్న యుద్ధ మేఘాలే ప్రధాన కారణంగా నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్ లబ ఇరాన్ మధ్య ఘర్షణలు తీవ్ర రూపం దాల్చడంతో గ్లోబల్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. ఇరాన్ తన ఇంధన వనరులపై దాడులు జరిగితే ప్రతిఘటిస్తామని హెచ్చరించడం, మరోవైపు అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉండటంతో ముడిచమురు ధరలు మళ్ళీ బ్యారెల్‌కు వి112 దాటాయి. ఇది భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాల్లో ద్రవ్యోల్బణ భయాలను పెంచింది. మరోవైపు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఈఎఐబ) భారత మార్కెట్ల నుంచి భారీగా నిధులను ఉపసంహరించుకోవడం మార్కెట్‌పై ఒత్తిడి పెంచింది. గ్లోబల్ రిస్క్ పెరగడంతో ఇన్వెస్టర్లు సురక్షితమైన బాండ్లు, బంగారం వైపు మళ్లుతున్నారు. దీనికి తోడు రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 93.83 వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోవడం కూడా మార్కెట్ కుప్పకూలడానికి ఒక ముఖ్య కారణమైంది. బ్యాంకింగ్ మరియు ఐటీ రంగానికి చెందిన దిగ్గజ షేర్లు భారీగా నష్టపోవడంతో సూచీలు కోలుకోలేక పోయాయని నిపుణులు తెలుపుతున్నారు.

## ఎయిర్‌లైన్స్‌కు లిక్విడిటీ మద్దతు ఇచ్చే అవకాశం



పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతుండటం, పెరుగుతున్న ఇంధన ధరల వల్ల కార్యకలాపాల అంతరాయాలు విమానయాన రంగాన్ని ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విమానయాన సంస్థలకు లిక్విడిటీ మద్దతు ఇవ్వాలని భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం పన్ను ఉపశమన అవకాశాలను కూడా పరిశీలిస్తోందని, ఈ సమస్యపై చర్చించడానికి రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతుందని వెల్లడించారు. ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి విమానయాన సంస్థలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. పశ్చిమాసియా, పాకిస్తాన్ గగనతలాలు మూసివేత కారణంగా ఫ్లైట్ రూట్లు పెరిగాయి. దీనివల్ల నిర్వహణ ఖర్చులూ పెరిగాయి. ప్రధానంగా ఇంధన ఖర్చులు ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి. విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ వాటా దాదాపు 40 శాతం ఉంటుంది. దీంతో ఇటీవలి వీటి పెరుగుదల లాభాల మార్జిన్‌లను గణనీయంగా ప్రభావితం చేశాయి. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ జెట్ ఫ్యూయల్ మానిటర్ ప్రకారం, 2026, మార్చి నాటికి ఈ ప్రాంతంలో జెట్ ఫ్యూయల్ ధరలు 85 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి.

## ఒక్క మార్చిలోనే రూ. 93 వేల కోట్ల ఎఫ్‌పీఐలు వెనక్కి

భారత కరెన్సీ రూపాయి క్రమం తప్పకుండా రికార్డు స్థాయి కనిష్టాలకు బలహీనపడు తుండటం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో మన ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు భారీగా నిధులు వెనక్కి తీసుకెళ్తున్నారు.వీటితో పాటు పెరుగుతున్న ముడిచమురు ధరలు దేశ మౌలిక సదుపాయాలకు ముప్పుగా పరిణమించాయి. దీని ఫలితంగా స్టాక్ మార్కెట్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐ) షేర్ల అమ్మకాలు ఈ నెలలో రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఎన్ఎస్‌డీఎల్, బీఎస్ఈ సంయుక్త డేటా ప్రకారం, ఈ నెలలో ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు కేవలం స్టాక్ మార్కెట్ల నుంచే రూ. 93,698 కోట్లను ఉపసంహరించుకున్నారు. ఎన్ఎస్‌డీఎల్ ప్రకారం, ఇది 2024, అక్టోబర్‌లో నమోదైన రూ. 94,017 కోట్లకు అత్యంత చేరువగా ఉంది. దీంతో 2026లో మొత్తం ఎఫ్‌పీఐ నిధుల ఉపసంహరణ దాదాపు రూ. 1.10 లక్ష కోట్ల మార్కును అధిగమించింది. ఫిబ్రవరిలో 17 నెలల గరిష్ట స్థాయి అయిన రూ. 22,615 కోట్ల భారీ నిధుల ప్రవాహం నమోదైన తర్వాత, పెట్టుబడిదారుల సెంటిమెంట్‌లో వచ్చిన తీవ్రమైన మార్పును ఇది స్పష్టంగా తెలియజేస్తోందని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

# ఎడిటోరియల్

## యుద్ధాల్లో బలి అవుతున్న బాల్యం

ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా మొదటగా నశించేది మానవత్వం, ఎక్కువగా నష్టపోయేది బాల్యం. బాంబులు పడుతున్నప్పుడు కూలిపోతున్నది కేవలం భవనాలు కాదు. వేలాది బాలల కలలు, భవిష్యత్తు కూడా. ఉక్రెయిన్, గాజా, ఇరాన్ వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు లక్షలాది పిల్లలను అనాథలుగా, శరణార్థులుగా మార్చుతున్నాయి. చదువు, ఆరోగ్యం, భద్రత వంటి ప్రాథమిక హక్కులు కూడా వారికి అందకుండా పోతున్నాయి. బాలలు యుద్ధాలకు కారణం కాకపోయినా, ప్రతి యుద్ధంలో అత్యధికంగా బాధపడుతున్నవారు వారే. అందుకే బాలల హక్కులను కాపాడటం అంటే యుద్ధాలను ఆపడం, శాంతిని కాపాడటం.ప్రపంచంలో ఎక్కువ యుద్ధాలు ప్రధానంగా నాలుగు అంశాల కోసం జరుగుతున్నాయి. మొదటిది రాజకీయ అధికారం. కొంతమంది నాయకులు 'విదేశీ శత్రువు' అనే బూచిని సృష్టించి జాతీయతను రెచ్చగొట్టి తమ అధికారాన్ని పటిష్టపరుచుకుంటారు. రెండవది ఆయుధ వ్యాపారం. ఆయుధ తయారీ సంస్థలు ప్రపంచంలో అత్యధిక లాభాలను పొందే రంగాల్లో ఒకటి. యుద్ధం మొదలైతే కోట్ల డాలర్ల వ్యాపారం జరుగుతుంది. మూడవది సహజ వనరులపై ఆధిపత్యం. చమురు, గ్యాస్, ఖనిజాలు, నీరు వంటి వనరుల కోసం యుద్ధాలు జరుగుతున్నాయి. నాలుగవది మతం లేదా జాతీయత. ఇవి చాలాసార్లు నిజమైన కారణాలు కాకుండా ప్రజలను యుద్ధానికి ప్రేరేపించే ఒక ముసుగుగా ఉపయోగపడతాయి. ఈ నాలుగు కారణాల్లో ఒక్కటి కూడా సాధారణ ప్రజల ప్రయోజనం కోసం కాదు. లాభం కొద్ది మందికి, నష్టం కోట్లాది మందికి.

ఆధునిక యుద్ధాల్లో మరణించే వారిలో ఎక్కువ మంది సైనికులు కాదు, సాధారణ ప్రజలు. అందులో పెద్ద భాగం బాలలే. అంతర్జాతీయ సంస్థల నివేదికల ప్రకారం ఆధునిక యుద్ధాల్లో సుమారు 90 శాతం మరణాలు సాధారణ ప్రజలవే. బాలలను కోల్పోతే మనం మన భవిష్యత్తును కోల్పోతున్నాం. ఎవరి లాభంకోసమైనా బాలల రక్తాన్ని ఖర్చు చేయడం మానవత్వానికే మచ్చ. బాలలు యుద్ధాలకు కారణం కాదు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నాలుగేళ్లుగా కొనసాగుతోంది. దీని ప్రభావం లక్షలాది కుటుంబాలపై పడింది. నివేదికల ప్రకారం 2022 నుంచి కనీసం 3200 మంది బాలలు చనిపోయారు లేదా గాయపడ్డారు. ఒక్క 2025లోనే 92 మంది బాలలు మరణించగా, 652 మంది గాయపడ్డారు. దేశంలోని మూడింట ఒక వంతు బాలలు మానసిక గాయాలకు గురయ్యారు. పాఠశాలలు ధ్వంసం కావడం, విద్యుత్ సౌకర్యాలపై దాడులు జరగడం వల్ల పిల్లలు చదువు, ఆరోగ్య సేవలు కోల్పోతున్నారు. చాలామంది శరణార్థులుగా మారిపోయారు. 2023 అక్టోబర్ నుంచి కొనసాగుతున్న గాజా యుద్ధం బాలలపై అత్యంత దారుణ ప్రభావం చూపింది. నివేదికల ప్రకారం 21 వేలకు పైగా బాలలు చనిపోయారు. 44 వేలకుపైగా బాలలు గాయపడ్డారు. వారిలో వేలాది మంది శాశ్వత వికలాంగులయ్యారు. 56 వేలకుపైగా బాలలు తమ తల్లిదండ్రులను కోల్పోయారు. పాఠశాలలు, ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. ఆహారం లేక వేలాది బాలలు ఆకలి చావు అంచున ఉన్నారు. ఈ యుద్ధం వేలాది బాలలను అనాథలుగా, భయంతో జీవించేలా చేసింది.

ఫిబ్రవరి 2026 లో ప్రారంభమైన ఇరాన్ యుద్ధం కూడా బాలలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రారంభ దాడుల్లోనే 180 నుండి 200 మంది బాలలు మరణించినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఒక పాఠశాలపై జరిగిన దాడిలో 168 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. పలు పాఠశాలలు, ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. విద్య, ఆరోగ్య సేవలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రపంచ సంఘర్షణల్లో బాలలపై ఆరు ప్రధాన ఉల్లంఘనలు జరుగుతున్నాయి. బాలలను చంపడం లేదా గాయపరచడం. బాలలను సైనికులుగా ఉపయోగించడం. పాఠశాలలు, ఆసుపత్రులపై దాడులు. లైంగిక హింస, బాలల అపహరణ. మానవతా సహాయాన్ని నిరాకరించడం. ఇవి అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకం అయినప్పటికీ యుద్ధాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచంలో కోట్లాది బాలలు యుద్ధ ప్రభావంలో జీవిస్తున్నారు. నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 47.3 కోట్ల బాలలు ఘర్షణాత్మక ప్రాంతాల్లో జీవిస్తున్నారు. ప్రతి రోజూ సగటున 23 మంది బాలలు బాంబు దాడుల్లో గాయపడుతున్నారు. లేదా చనిపోతున్నారు. పాఠశాలలపై దాడులు గణనీయంగా పెరిగాయి. లక్షలాది బాలలు స్కూల్‌కు వెళ్లలేకపోతున్నారు. కోట్లాది బాలలు శరణార్థులుగా మారిపోయారు. యుద్ధం వారి జీవితాలను శాశ్వతంగా మార్చేస్తోంది.

యుద్ధం ఎప్పుడూ సమస్యకు పరిష్కారం కాదు. దేశాలు సంభాషణలు, చర్చలు, డిప్లమసీకి ప్రాధాన్యత ఇవ్వాలి. అంతర్జాతీయ చట్టాలను బలోపేతం చేయాలి. ఆయుధ వ్యాపారంపై నియంత్రణ ఉండాలి. నాయకుల జవాబుదారీతనం పెరగాలి. ప్రజలు కూడా యుద్ధాలకు వ్యతిరేకంగా శాంతి కోసం గొంతెత్తాలి. బాలలు యుద్ధాలకు కారణం కాదు. కానీ వారు బాధితులు. అందువల్ల వారిని "బలి"గా కాదు, "శాంతి దూతలు"గా చూడాలి. పాఠశాలలు, బాలల క్లబ్బులు, లైబ్రరీల్లో శాంతి కోసం డ్రాయింగ్ కార్యక్రమాలు, కథలు, నాటికలు, కళా ప్రదర్శనలు నిర్వహించాలి. సోషల్ మీడియాలో శాంతి సందేశాన్ని విస్తరించాలి. యుద్ధాలు ఎప్పుడూ శాంతిని తీసుకురావు. అవి కేవలం మరిన్ని కన్నీళ్లు, మరిన్ని చావులు, మరిన్ని అనాథలను మాత్రమే సృష్టిస్తాయి. బాంబు పడిన ప్రతిసారీ చిన్నారుల కలలు చనిపోతాయి. ప్రతి యుద్ధం ఒక తరం భవిష్యత్తును నాశనం చేస్తుంది. బాలలు చదువుకోవాలి, ఆడుకోవాలి, కలలు కనాలి. కానీ యుద్ధం వారిని భయం, ఆకలి, నిరాశల మధ్య బతికేలా చేస్తోంది. ప్రపంచం ఇప్పుడు ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. బాలల రక్షణ ముందా? యుద్ధాల రాజకీయ ప్రయోజనాలా? నిర్ణయించుకోవాలి. బాలల భవిష్యత్తు మన చేతుల్లో ఉంది. కాబట్టి యుద్ధాలను వ్యతిరేకించాలి. యుద్ధాలు ఆపాలి. శాంతిని కాపాడాలి. బాలల హక్కులను రక్షించాలి. బాలల రక్షణ అంటే మానవత్వ సంరక్షణ.

# మధ్యాహ్నం నిద్రపోతే శరీరంలో ఏం జరుగుతుంది?



చాలా మందికి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు అలా కనుకు తీయడం అలవాటు. కొందరు దీన్ని సోమరితనంగా భావిస్తే మరికొందరు అలసటను తగ్గించుకునే మార్గంగా చూస్తారు. అయితే మధ్యాహ్నం నిద్ర అందరికీ ఒకేలా పని చేయదని, అది మనం నిద్రపోయే సమయం, వ్యవధిపై ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీకి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ విశ్లేషణ ప్రకారం.. మధ్యాహ్నం పూట 20 నుండి 30 నిమిషాల పాటు తీసుకునే చిన్న నిద్ర మెదడుకు ఎంతో విశ్రాంతినిస్తుంది. చిన్న విశ్రాంతి వల్ల పని సామర్థ్యం, ఏకాగ్రత మెరుగుపడతాయి. రాత్రి నిద్ర సరిగ్గా లేని వారికి లేదా శారీరక శ్రమ అధికంగా చేసే వారికి ఈ చిన్న నిద్ర రీఛార్జ్‌లా పనిచేస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచి, మిగిలిన రోజంతా ఉత్సాహంగా గడిపేలా చేస్తుంది. గంట దాటితే ముప్పే: మధ్యాహ్నం నిద్ర ప్రయోజనకరమే అయినప్పటికీ అది గంట దాటితే మాత్రం అనర్థాలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంట కంటే ఎక్కువ నిద్రపోతే లేచిన తర్వాత తలనొప్పి, బద్ధకం, శరీరం బరువుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. మధ్యాహ్నం ఎక్కువసేపు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టడం కష్టమవుతుంది. ఇది మీ జీవక్రియను దెబ్బతీస్తుంది. ఇది అలవాటుగా మారితే శారీరక శ్రమ తగ్గి, క్రమంగా సోమరితనం పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉండాలంటే రాత్రిపూట నాణ్యమైన నిద్ర అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనడం అలవాటు చేసుకోవాలి. పడుకునే ముందు మొబైల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలి. రాత్రిపూట తక్కువగా, తేలికగా ఉండే ఆహారం తీసుకోవాలి. కెఫీన్ వాడకం తగ్గించాలి. పడకగది ప్రశాంతంగా, వెలుతురు లేకుండా చూసుకోవాలి. మధ్యాహ్నం నిద్రపోవాలి అనుకుంటే కేవలం 20–40 నిమిషాలకే పరిమితం అవ్వండి. అది మీ శరీర అవసరాలకు అనుగుణంగా ఉండాలి తప్ప, నిద్రనే ఒక వ్యసనంగా మార్చుకోకూడదని గుర్తుంచుకోండి.

# సిగరెట్ తాగుతున్నారా? పిల్లలకు ఆ వ్యాధి వస్తుందంట..



ధూమపానం ఒక ప్రమాదకరమైన అలవాటు.. చాలా మందికి ధూమపానం వ్యసనం ఉంటుంది. ఎక్కడున్నా.. ఏం చేస్తున్నా.. సిగరెట్ (పొగాకు) కాల్చాల్సిందే.. ఇది ప్రమాదకరమని తెలిసినా.. పలు జబ్బుల బారిన పడేస్తుందని హెచ్చరించినా కూడా మానరు.. అయితే.. పొగాకు తాగడం వల్ల ఆ వ్యక్తే కాకుండా.. పక్కన ఉన్న వారికి కూడా ప్రమాదకరమని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు. ధూమపానం ఒక ప్రమాదకరమైన అలవాటు.. చాలా మందికి ధూమపానం వ్యసనం ఉంటుంది. ఎక్కడున్నా.. ఏం చేస్తున్నా.. సిగరెట్ (పొగాకు) కాల్చాల్సిందే.. ఇది ప్రమాదకరమని తెలిసినా.. పలు జబ్బుల బారిన పడేస్తుందని హెచ్చరించినా కూడా మానరు.. అయితే.. పొగాకు తాగడం వల్ల ఆ వ్యక్తే కాకుండా.. పక్కన ఉన్న వారికి కూడా ప్రమాదకరమని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. తాజా అధ్యయనంలో మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది.. తండ్రి పొగాకు వాడటం వల్ల.. పిల్లల్లో డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని తాజాగా.. ఓ అధ్యయనం హెచ్చరించింది. ఒక తండ్రి పొగాకు వాడకం అతని పిల్లలు చక్కెరను ఎలా ప్రాసెస్ చేస్తారనే దానిపై ప్రభావం చూపుతుందని, దీనివల్ల వారికి డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని కొత్త పరిశోధన వెల్లడించింది. జర్నల్ ఆఫ్ ది ఎండోక్రైన్ సొసైటీలో ప్రచురితమైన ఒక అధ్యయనంలో మగ ఎలుకలలో నికోటిన్ బహిర్గతం వాటి సంతానంలో జీవక్రియ మార్పులకు దారితీసిందని కనుగొంది. డయాబెటిస్ ఒక ప్రధాన ఆరోగ్య సమస్య. అమెరికాలో, 40 మిలియన్లకు పైగా ప్రజలు ఈ పరిస్థితితో జీవిస్తున్నారని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. డయాబెటిస్ గుండె జబ్బులు, మూత్రపిండాల నష్టం, నరాల నష్టం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇది చాలా మందిని ప్రభావితం చేసే జీవితకాల పరిస్థితి కాబట్టి, దీనిని నిర్వహించడం వల్ల గణనీయమైన ఆర్థిక ఖర్చులు తలెత్తుతాయి.

ధూమపానం.. ఎలక్ట్రానిక్ సిగరెట్ల వాడకం అనారోగ్యానికి అత్యంత నివారించగల కారణాలలో ఒకటి అని అధ్యయనం చూపిస్తుంది. ముఖ్యంగా మహిళల కంటే పొగాకు ఎక్కువగా ఉపయోగించే పురుషులలో ఈ అలవాట్లను తగ్గించడం మధుమేహం పెరుగుదలను నెమ్మదింపజేయడంలో లేదా నియంత్రించడంలో సహాయపడుతుంది. డాక్టర్ రాక్వెల్ చమోరో–గార్సియా.. శాంటా క్రూజ్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలోని అధ్యయనం సీనియర్ రచయిత ఇలా వివరించారు: "మగ ఎలుకలు తమ తాగునీటిలో నికోటిన్‌ను తీసుకున్నప్పుడు, వాటి సంతానంలో జీవక్రియ మార్పులు సంభవించాయి, ఇవి శరీరం చక్కెరను జీవక్రియ చేసే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. పురుషులలో పొగాకు వాడకం వారి వారసులకు డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని ఇది సూచిస్తుంది." అని చెప్పారు. ఈ ప్రయోగంలో, పరిశోధకులు నికోటిన్‌కు గురైన మగ ఎలుకల సంతానాన్ని, దానికి గురికాని తండ్రుల సంతానంతో పోల్చారు. నికోటిన్‌కు గురైన తండ్రుల ఆడ సంతానంలో ఇన్సులిన్, ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తక్కువగా ఉండగా, మగ సంతానంలో రక్తంలో చక్కెర, కాలేయ పనితీరులో కూడా మార్పులు కనిపించాయి. ఈ మార్పులు ఊబకాయం, జీవక్రియ కాలేయ వ్యాధి వంటి పరిస్థితులకు సంబంధించినవి. తండ్రులు పొగాకు ఉత్పత్తులను వాడటం వల్ల వారి పిల్లల ఆరోగ్యంపై శాశ్వత ప్రభావాలు ఉంటాయని.. ఈ పరిశోధనలో కనుగొన్న విషయాలు చెబుతున్నాయని డాక్టర్ చమోరో–గార్సియా పంచుకున్నారు. గర్భధారణకు ముందు పురుషుల ఆరోగ్యం ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతుంది.


# మామిడికాయ ఇంత పనిచేస్తుందా



వేసవి వచ్చిందంటే చాలు.. మార్కెట్లో పచ్చి మామిడి పండ్ల సందడి మొదలవుతుంది. పుల్లపుల్లగా, కారం కారంగా నోరూరించే పచ్చి మామిడి కేవలం రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఒక వరప్రసాదం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ నుంచి రక్షణ: ఎండ తీవ్రత వల్ల శరీరంలో నీటి శాతం తగ్గిపోతుంది. పచ్చి మామిడి రసం తాగడం వల్ల శరీరం చల్లబడటమే కాకుండా ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. ఇది వడదెబ్బ ప్రమాదాన్ని సమర్థవంతంగా తగ్గిస్తుంది.జీర్ణక్రియకు మేలు: మీకు తరచుగా మలబద్ధకం, గ్యాస్ లేదా ఎసిడిటీ వంటి సమస్యలు వేధిస్తున్నాయా? అయితే పచ్చి మామిడి మీకు మంచి మందులా పనిచేస్తుంది. ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కాలేయం నుండి పిత్త స్రావాన్ని పెంచి,

ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. రోగనిరోధక శక్తి పెంపు: పచ్చి మామిడిలో విటమిన్ సి నిల్వలు ఎక్కువగా ఉంటాయి. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి, కాలానుగుణంగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడుతుంది. అలాగే ఇందులోని విటమిన్ ఎ కంటి చూపుకు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.బరువు తగ్గాలనుకునే వారికి వరం: పండిన మామిడి పండ్లతో పోలిస్తే పచ్చి మామిడిలో చక్కెర మరియు కేలరీలు చాలా తక్కువ. ఇది శరీర మెటబాలిజంను పెంచి కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా పచ్చి మామిడి ముక్కలను నమలడం వల్ల చిగుళ్ల నుండి రక్తం కారడం, నో టి దుర్వాసన వంటి సమస్యలు తగ్గుతాయి. పచ్చి మామిడి ఆరోగ్యానికి మంచిదే అయినా, అతిగా తింటే మాత్రం గొంతు నొప్పి లేదా కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తినేటప్పుడు కొద్దిగా ఉప్పు లేదా బెల్లం కలిపి తీసుకోవడం వల్ల ఆమ్ల ప్రభావాన్ని తగ్గించవచ్చు.

# ఉల్లిగడ్డ పొట్టులో ఉన్న లాభాలు..!



ఉల్లిపాయ పొట్టుతో ఎన్నో లాభాలున్నాయి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. ప్రతిరోజూ వంటగదిలో చాలా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఇతర వ్యర్థాలు జమ అవుతాయి. చాలామంది వాటిని పనికిరావని భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ, నిజానికి వాటిలో కూడా అనేక ప్రయోజనాలు దాగి ఉంటాయి. అలాంటివాటిలో ఉల్లిపాయ పొట్టు కూడా ఒకటి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. 1. సహజ ఎరువుగా.. ఉల్లిపాయ తొక్కలను సహజ ఎరువుగా ఉపయోగించవచ్చు. ఇవి మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి. తొక్కలను నీటిలో నానబెట్టి ఆ నీటిని మొక్కలకు పోస్తే ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. 2. జుట్టు సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలు జుట్టుకు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఒక గిన్నెలో నీరు తీసుకుని ఉల్లిపాయ తొక్కలను వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటిని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు మెరిసేలా, బలంగా, మందంగా మారుతుంది. 3. టీగా.. కొంతమందికి మాత్రమే తెలిసిన విషయం ఏమిటంటే.. ఉల్లిపాయ తొక్కలతో టీ కూడా తయారు చేయవచ్చు. ఈ టీ తాగడం వల్ల ఊబకాయం తగ్గడంలో సహాయపడుతుంది. అలాగే అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో కూడా ఉపయోగపడుతుంది. 4. చర్మ సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. తొక్కలను నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత ఆ నీటిని చర్మానికి అప్లై చేస్తే చర్మం తాజాగా కనిపిస్తుంది. ఉల్లిపాయ తొక్కలను ఇంటి శుభ్రపరచడంలో కూడా ఉపయోగించవచ్చు. తొక్కలను నీటిలో మరిగించి ఆ నీటితో వంటగదిని లేదా ఇంటిని శుభ్రం చేస్తే దుర్వాసనలు తొలగిపోతాయి. దీనిని ప్రతిరోజూ కూడా ఉపయోగించవచ్చు.

# ఈసారి చెన్నై సిక్సర్ కొడుతుందా?

## ఐపీఎల్ మరో 4 రోజుల్లో

**ఐపీఎల్‌లో ముంబయితో పాటు అత్యంత విజయవంతమైన జట్టు చెన్నై సూపర్‌కింగ్స్. ఏకంగా అయిదుసార్లు టైటిల్ గెలుచుకుంది. కానీ గత రెండేళ్లలో తీవ్రంగా తడబడింది. ఘనమైన గతానికి నీడలా కనిపించింది. ఆ జోరే లేదు. కానీ ఈసారి జట్టులో అనేక మార్పులు చేసి, కుర్రాళ్లను చేర్చుకుని ఉత్సాహంగా పోరుకు సిద్ధమైంది. మరి 2026 ఐపీఎల్‌లో సీఎస్కే పుంజుకుంటుందా..!**



ఈనాడు క్రీడావిభాగం: ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా ఐపీఎల్‌లో ఎప్పుడూ గట్టి పోటీదారుగా ఉంటుంది చెన్నై సూపర్‌కింగ్స్. చాలా ఏళ్లు మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో ఆ జట్టుకు ఉన్న ఆకర్షణే వేరు. అత్యధిక మంది అభిమానులు అనుసరించే జట్లలో ఒకటి సీఎస్కే. రికార్డు అలాంటిది మరి. అత్యధికంగా పదిసార్లు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 2019 వరకు ఆ జట్టు ప్రతిసారీ ప్లేఆఫ్స్‌లో ప్రవేశించడం విశేషం. ధోనితో పాటు రైనా, డుప్లెసిస్, బ్రావో.. ఇలా ఎందరో మేటి ఆటగాళ్లు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. అయితే రికార్డు ఘనంగా ఉన్నా.. గత రెండు సీజన్లలో చెన్నై ప్రదర్శన పేలవం. కనీసం గ్రూప్ దశ దాటలేకపోయింది. 2025లో అయితే తమ చరిత్రలో తొలిసారి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది.

ఈ నేపథ్యంలో అనేకమంది అనుభవజ్ఞులను వదిలేసి, జట్టును యువ రక్తంతో నింపిన ఆ జట్టు... ఈసారి బలంగా పుంజుకోవాలనే పట్టుదలతో పోటీకి సిద్ధమైంది. సీనియర్ ఆల్‌రౌండర్లు జడేజా, సామ్‌కరన్‌తో పాటు దీపక్ చాహర్, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్‌లను విడుదల చేసిన చెన్నై.. వేలంలో యువ ఆటగాళ్లు ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మలతో పాటు అకీల్ హోసేన్, షార్ట్, రాహుల్ చాహర్ వంటి వారిని సొంతం చేసుకుంది. ఇప్పుడు అనుభవజ్ఞులు, కుర్రాళ్ల మేలు కలయికతో రికార్డు స్థాయిలో ఆరో టైటిల్‌పై కన్నేసింది. ముందు చెపాక్‌పై పట్టు సాధించాలన్నది ఆ జట్టు లక్ష్యం. తమకు కోట లాంటి ఆ స్టేడియంలో కిందటిసారి చెన్నై.. ఏడు మ్యాచ్‌ల్లో అయిదు ఓడిపోయింది. చాలా ముందే ఐపీఎల్ సన్నాహాలను మొదలెట్టిన ఆ జట్టు తన లక్ష్య సాధనలో ఏమేర విజయవంతమవుతుందో చూడాలి. రాజస్థాన్ నుంచి వచ్చిన సంజు శాంసన్ తొలిసారి సీఎస్కే తరఫున బరిలోకి దిగబోతున్నాడు. బలాలు: ఈ సీజన్‌లో చెన్నైకి అతి పెద్ద బలం ప్రధానంగా కుర్రాళ్లతో కూడిన బ్యాటింగ్ లైనప్పే. గత సీజన్‌లో అనుభవజ్ఞులకే పెద్ద పీట వేసిన సీఎస్కే ఈసారి వర్ధమాన బ్యాటర్ల వైపు మొగ్గుచూపింది. కెప్టెన్‌గా కొనసాగనున్న రుతురాజ్ గైక్వాడ్ యాంకర్ పాత్రను పోషిస్తాడు. గత సీజన్‌కు అతడు అందుబాటులో లేని సంగతి తెలిసిందే. ఇంకా సంజు శాంసన్, ఆయుష్ మాత్రే, ఉర్విల్‌పటేల్, బ్రెవిస్, ధోనిలతో లైనప్ బలంగా కనిపిస్తోంది. చాలా మంది కుర్రాళ్లు ఎలాంటి భయం లేకుండా టోర్నీలో అడుగుపెడుతున్నారు. సత్తా చాటాలనుకుంటున్నారు. ఇది చెన్నైకి గొప్ప సానుకూలాంశం. అన్నింటికన్నా ముఖ్యంగా జట్టులో సంజు శాంసన్ చేరిక చెన్నై ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది. టీ20 ప్రపంచకప్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌లతో 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా నిలిచిన అతడు.. అద్భుత ఫామ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. పవర్‌ప్లేలో అతడు బ్యాట్ ఝుళిపిస్తే సీఎస్కే పని తేలికవుతుంది.

**బలహీనతలు:** కుర్రాళ్లు చెన్నైకి బలమే. కానీ అదే సమయంలో వాళ్లకు ఐపీఎల్ అనుభవం లేకపోవడం ప్రతికూలాంశం కూడా. వేలంలో భారీ మొత్తాలు పొందడం వల్ల రాణించాలనే ఒత్తిడి వాళ్లపై ఉంటుంది. కీలక సమయాల్లో అది ఆ ఆటగాళ్ల ప్రదర్శనపై ప్రభావం చూపొచ్చు. బౌలింగ్ కూడా చెన్నైకి సమస్యగానే ఉంది. ఈ విభాగంలో అనుభవం లోపించింది. ఇప్పటికే నిరూపించుకున్న మ్యాచ్ విన్నర్లు లేరు. గాయపడే అవకాశమున్న వాళ్లు ఎక్కువ మంది ఉన్నారు.

# ఆ నిబంధన నచ్చలేదు: అక్షర్



దిల్లీ: ఐపీఎల్‌లో చర్చనీయాంశంగా మారిన 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనపై భారత జట్టు స్టార్ ఆల్‌రౌండర్, దిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఘాటుగా స్పందించాడు. ఈ నిబంధన తనకు ఏమాత్రం నచ్చలేదని.. ఇది ఆల్‌రౌండర్ల ప్రాధాన్యతను దెబ్బతీస్తుందని అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే రోహిత్‌శర్మ, హార్దిక్ పాండ్య వంటి సీనియర్ ఆటగాళ్లు ఈ నిబంధనను వ్యతిరేకించారు. "నేను ఒక ఆల్‌రౌండర్‌ను కాబట్టి ఈ నిబంధన నాకు నచ్చలేదు. గతంలో జట్లు ఆల్‌రౌండర్ల కోసం వెతికేవి. కానీ ఇప్పుడు జట్టు యాజమాన్యాలు కేవలం ఫలానా బ్యాటర్ లేదా బౌలర్‌ను మాత్రమే ఎంపిక చేస్తున్నాయి. ఇక ఆల్‌రౌండర్ ఎందుకు కావాలి? అని భావిస్తున్నాయి. వ్యక్తిగతంగా నాకిది ఇష్టం లేకపోయినా.. నిబంధనలను పాటించాల్సిందే" అని అక్షర్ తెలిపాడు.

# ఎనర్జిటిక్ స్టార్ నిర్ణయానికి మరో రెండు నెలలా?



ఎనర్జిటిక్ స్టార్ రామ్ కు -ఇస్మార్ట్ శంకర్- తర్వాత వరుసగా నాలుగు ఫ్లాప్ లు పడిన సంగతి తెలిసిందే. -రెడ్-, -ది వారియర్-, - స్కంద-, -డబుల్ ఇస్మార్ట్- రూపంలో బ్యాక్ టూ బ్యాక్ ఫెయిల్యూర్స్ చూసాడు. ఈ మధ్యనే రిలీజ్ అయిన -ఆంధ్రా కింగ్ తాలూకా- సినిమాకు హిట్ టాక్ వచ్చినా? జనాలు చూడని చిత్రంగా మిగిలి పోయింది. కమర్షియల్ గా ఆ సినిమా ఎంత మాత్రం వర్కౌట్ అవ్వలేదు. కేవలం ప్రశంసలు...పాజిటివ్ రివ్యూలకే పరిమితమైంది. దీంతో రామ్ ఇప్పుడు సరైన కమర్షియల్ హిట్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఇంత వరకూ ఏ డైరెక్టర్ కి అధికారికంగా డేట్లు ఇవ్వలేదు.మరి తదుపరి రామ్ ఎలాంటి స్టోరీలో కనిపించనున్నాడు? అంటే ఓ లవ్ స్టోరీ, ఓ థ్రిల్లర్ స్టోరీ అతడి వద్ద సిద్దంగా ఉన్నట్లు తెలిసింది. వీటికి దర్శకులు ఎవరు? అన్నది క్లారిటీ లేదు. కానీ స్టోరీలు మాత్రం రెడీగా ఉన్నాయని తెలిసింది. వాటిపై రామ్ పూర్తి సంతృప్తిగా ఉంటే దర్శకుల్ని సెట్ చేస్తే సరిపోతుంది. అలాగే రామ్ స్వయంగా ఓ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నాడు. పూర్తయితే గనుక ఈ కథతోనే రామ్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆ కథ పూర్తవ్వడానికి మరో రెండు నెలలు సమయం పడుతుందంట. మరి రామ్ స్వయంగా డైరెక్ట్ చేసే అవకాశం ఉందా? అంటే అంత ఛాన్స్ ఇప్పుడే తీసుకోడు.ప్రస్తుతం అతడు పూర్తిగా సక్సెస్ పైనే దృష్టి పెట్టాడు. తను వద్ద ఉన్న కథల్ని హిట్ చేయగలిగే ప్రతిభావంతుడు కావాలి. అలాంటి వారి కోసమే సీరియస్ గా సెర్చ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సొంత స్టోరీకి ఉన్న ప్రాధన్యత ఎలాంటిది. ఇంత వరకూ రామ్ స్వయంగా స్టోరీ సిద్ధం చేయలేదు. తొలిసారి సక్సెస్ కోసం కలం పట్టి కథ రాస్తున్నాడు. తమిళ చిత్రం -తడమ్- రీమేక్‌గా వచ్చిన -రెడ్- సినిమా విషయంలో, తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా కొన్ని మార్పులు చేయడంలో రామ్ తన ఇన్పుట్స్ ఇచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి.తన పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉండేలా సీన్లను డిజైన్ చేయించుకోవడంలో ఆయనకు మంచి అవగాహన ఉంది. ఆరకంగా -రెడ్- లో వర్కౌట్ అయింది. ఆ సినిమా విజయం సాధించనప్పటికీ స్టైలిష్ మేకింగ్ ఆకట్టుకుంది. -శివమ్-, -హైపర్- వంటి సినిమాల స్క్రిప్ట్ డెవలప్‌మెంట్ సమయంలో రామ్ టీంతో కలిసి వర్క్ చేశారని ఇండస్ట్రీ టాక్ ఉంది. అలాగే టెక్నాలజీ, ఎడిటింగ్ , షాట్ మేకింగ్ మీద రామ్ కు మంచి పట్టు ఉంది. ఆ ట్యాలెంట్ అంతా సొంత కథపై ప్రయోగించే అవకాశాలైతే కనిపిస్తున్నాయి.



టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న ధనశ్రీ వర్మ గ్లామ్ లుక్‌లో మెరిసింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com